

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com



మోసపోతే... గోసపడతాం

- సింగరేణిని నిర్వీర్యం చేసిందే కాంగ్రెస్
- గిరిజనేతరులకు పోడు పట్టాలు ఇప్పిస్తాం
- భూపాలపల్లి, ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు
- గండ్ర వెంకటరమణారెడ్డి, బడెనాగజ్యోతిని ఆదరించాలి
- ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

▸ మెయిన్‌లో...



కాళేశ్వరం, మిషన్‌భగీరథ అవినీతిమయం

▸ మెయిన్‌లో...

- మార్పు కావాలి... కాంగ్రెస్ రావాలి
- ఏఐసీసీ జనరల్ సెక్రటరి ప్రియాంక గాంధీ



ప్రజా వ్యతిరేక పార్టీలు బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్

- ప్రజా పక్షపాతి సీపీఐ(ఎం)ను ఆదరించాలి
- మోకు కనకారెడ్డితోనే జనగామ నియోజకవర్గ అభివృద్ధి
- సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు,
- మాజీ ఎంపీ సుభాషిణి అలీ

▸ మెయిన్‌లో...

నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే

ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుంది

- ములుగు ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

నవతెలంగాణ-ములుగు

బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుందని బీఆర్ఎస్ అధినేత కల్వ కుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. ములుగు నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభ శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇక్కడ కొన్ని పనులు కావాల్సి ఉన్నదన్నారు. ఎమ్మెల్యేగా ఏ పార్టీ లోనైనా ఉన్నా తప్పకుండా ముఖ్య మంత్రిని, గవర్నమెంట్‌లో ఉన్నవాళ్లను కలవాలి, మాట్లాడాలని స్థానిక ఎమ్మెల్యే ఎన్నడూ కలవలేదని, ఏం అడగదని,



మాకు తోచినవి తమ పార్టీవాళ్లు చెప్పిన పనులు చేసుడే తప్ప ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పాలనలో మంచినీరు ఇచ్చారా? కరెంటు ఇచ్చారా? రైతుబంధు ఇచ్చారా? అని అన్నారు. నేడు ఇవన్నీ తాము ఇచ్చామని, పోడు భూములు పంచామని అన్నారు. ములుగు గిరిజన ప్రాంతం సమస్యలు ఎక్కువగా ఉంటాయని, రోడ్లు, ఇరిగేషన్ అన్నీ

▸ మిగతా 2లో...

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా

- ములుగు నియోజకవర్గ ప్రజలు రెండోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తారు
- కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క

నవతెలంగాణ- ములుగు

ప్రజల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తూ, నిత్యం ప్రజల వెంట ఉండేదాన్ని నియోజకవర్గ ప్రజలు రెండోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తారని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు.శుక్రవారం ఉమ్మడి కొత్తగూడ మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన సీతక్కకు ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. మండలంలో ప్రచారకార్యక్రమాలను ప్రారంభించడానికి ముందు గుండం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆదిలక్ష్మిపురం, తిమ్మాపురం, సాదిరెడ్డిపల్లి, కోనాపురం, తదితర గ్రామాల్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో సీతక్క మాట్లాడారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, తనను



గెలిపిస్తే మంత్రి అవుతానని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను అధికారంలోకొచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్నారు. గ్యారెంటీ పథకాల గురించి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడానిక కార్యకర్తలు కృషి చేయాలని అన్నారు. రానున్న ఎన్నికల్లో

▸ మిగతా 2లో...

పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణకు

కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ భవేష్ మిశ్రా

- జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో ప్రశాంతంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం

▸ మిగతా 2లో...



కేసీఆర్ కుటుంబ దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- టీజేఎస్ అధ్యక్షులు కోదండరాం
- నా కుటుంబం జోలికి వస్తే ఖబర్దార్
- ఎర్రబెల్లికి ఝాన్సీ హెచ్చరిక
- ఎర్రబెల్లి బెదిరింపులకు భయపడేది లేదు అభ్యర్థిని యశస్విని రెడ్డి
- ఈసారి కెసిఆర్ గెలిస్తే మన పీకలు కొరికేస్తాడు : తీన్మార్ మల్లన్న

▸ 6లో...



ఎరుపెక్కిన జనగామ

- నా గెలుపు జనగామ జిల్లా అభివృద్ధికి మలుపు
- బీఆర్ఎస్, బీజేపీ, ఇతర పార్టీలు డబ్బు, మద్యం పంచకుండా గెలుస్తాయా..?
- జనగామ జిల్లా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ

జనగామ జిల్లా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ శుక్రవారం చేపట్టిన మహా ప్రదర్శన ర్యాలీతో జనగామ పట్టణం ఎరుపెక్కింది. పార్టీ కార్యకర్తలు, నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఘన స్వాగతం పలికారు. డప్పు సప్పులు, కోలాటం ఆటలతో ఎర్రజెండాలు చేతబోని ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లాలోని ప్రెస్టన్ గ్రౌండ్ నుండి ఆర్టీసీ చౌరస్తా నెహ్రూ పార్కు మీదుగా ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్ పక్కన గల ధర్మ కొండల్‌రెడ్డి గ్రౌండ్ వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాష్ట్ర కమిటీ సభ్యులు, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి అధ్యక్షతన జరిగిన భారీ బహిరంగ సభలో సుభాషిణి అలీ ప్రసంగించిన



అనంతరం జనగామ జిల్లా సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి మాట్లాడారు. 30 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ అనేక పోరాటాలు చేసి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాననిఅన్నారు. తనను గెలిపిస్తే జనగామ నియోజకవర్గం అభివృద్ధికి మలుపు తిరుగుతోందని అన్నారు. గతంలో గెలిచిన సిపిఎం ఎమ్మెల్యేలు చేసిన అభివృద్ధి తప్ప కొత్తగా ఏమీ జరగలేదని అన్నారు. ఈ ఎన్నికల్లో జనగామ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న ఇతర బీఆర్ఎస్, బీజేపీ,

▸ మిగతా 2లో...

c m y k

అనుదినం... జనస్వరం
2
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
శనివారం నవంబర్ 25, 2023 www.navatelangana.com

ఘోర రోడ్డు ప్రమాదం

బైక్‌ను ఢీ కొట్టిన స్కూల్ వ్యాన్.. 2సంవత్సరాల పాప మృతి

నవతెలంగాణ- తాడ్వాయి

ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగి రెండు సంవత్సరాల చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రి ఖాత రమేష్ మృత్యుతో పోరాడుతున్నాడు. వివరాల్లోకి వెలితే మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన నిరుద్యోగి రమేష్ గ్రామంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవిస్తున్నాడు. ఇతడు తన కూతురు యశ్విని(2)ను తన ద్విచక్ర వాహనంపై ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వద్దకు వస్తుండగా, గోవిందరావుపేట మండలం పస్ర గ్రామానికి చెందిన సెయింట్ మేరీ స్కూల్ బస్సు వెనుక నుంచి వచ్చి అతి వేగంగా ఢీకొట్టింది. దీంతో యశ్వని అక్కడికక్కడే మృతిచెందగా, ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తండ్రి రమేష్‌ను హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కూతురు మృతి చెందడం, భర్త కొనఊపిరితో ఉండడంతో రమేష్ భార్య మౌనిక తీవ్రంగా విలపించింది. దీంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. నార్లాపురం మొత్తం శోకసముద్రంగా మారింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఓంకార్ యాదవ్ తెలిపారు.

నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుంది

చేసిపెడుతానని వాగ్ధానం చేస్తున్నా. బడే నాగజ్యోతి చరిత్ర అందరికి తెలుసు అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఎన్‌కౌంటర్లు, కాల్చి చంపుడు, ఎమర్జెన్సీపెట్టి జైళ్లలో వేసుడే ఉండేదన్నారు. నాడే బడే నాగజ్యోతి తండ్రి ఉద్యమాల్లో పోయి అమరుడైనట్టు గుర్తు చేశారు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిండని ఆయన స్వార్థం కోసం కాలేదన్నారు. అలాంటి వ్యక్తి బిడ్డ నాగజ్యోతి నేడు జిల్లా పరిషత్ చైర్మన్ హోదాకు వచ్చిందన్నారు. నాగజ్యోతిని గెలిపిస్తే నేను ఇక్కడే రెండురోజులు క్యాంప్‌లో ఉండి అవసరాలు తెలుసుకుని తీరుస్తానని భరోసా ఇచ్చారు. ములుగు అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రావాలన్నారు. అందరూ బడే నాగజ్యోతిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు మధుప్రియ, మానుకోట ప్రసాద్ కళాకారులతో ఆటపాట,



ధూంధాంలు ప్రజలను అలరించాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, మంత్రి సత్యవతి రాథోడ్, ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్లు మెట్టు శ్రీనివాస్, ఏరువ సతీష్ రెడ్డి, వి ప్రకాష్ మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గోవింద్‌నాయక్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు పాల్గొన్నారు.



ధనబలంతోగెలవాలనుకుంటున్న వారికి

ఓటుతో గుణపాఠం చెప్పాలి

సీపీఐ బలపరిచిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-గణపురం

ధనబలంతో ఈ ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న వారికి మీ ఓటుతో గుణపాఠం చెప్పండని సీపీఐ బలపరిచిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చేపట్టిన ప్రజా దీవెన యాత్ర 33 రెండవ రోజు ఉదయం కేటీకే 8 ఇంక్లైన్, చెల్పూర్ పరిధి కేటీపీపీ, మండల పరిధిలోని అప్పయ్యపల్లి, సీతారాంపూర్, కొండాపూర్, రంగారావుపల్లి, వీర్లతండా, బంగ్లాపల్లి గ్రామాలలో ప్రజా దీవెన యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో సభ సాగింది. ఈ ప్రజా దీవెన యాత్రలో కర్ణాటక రాష్ట్రం మాలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే కేవై నంజే గౌడ పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రూపొందించిన 6 గ్యారంటీ పథకాలతో కూడిన కరపత్రాన్ని ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అందజేశారు. అనంతరం ఆయా గ్రామాలలో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్‌లో గండ్ర సత్యనారాయణరావు మాట్లాడారు. పదేళ్ల పాలనలో గ్రామాన్ని అభివృద్ధి చేయని బీఆర్ఎస్‌ను బొంద పెట్టండని అన్నారు. ఓటుకు ఐదు వేలిచ్చినా, పది వేలిచ్చినా తీసుకోవాలని, అది మన సొమ్మేనని, కానీ, ఓటు వేయకండని అన్నారు. నియోజకవర్గంలో ఇసుక, ఖనిజ సంపదను కొల్లగొడుతూ, భూకబ్జాలకు పాల్పడిన, పాల్పడుతున్న వ్యక్తికి బుద్ధి చెప్పాలని అన్నారు. భూపాలపల్లిలో తనను ఆదరిస్తే అన్ని విధాలా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఇంది రమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని అన్నారు. డిసెంబర్ 9న సత్తన్న ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేయబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. మీ ఆశీర్వాదం ఉంటే మంత్రి కూడా అవుతారని అన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికీ, నిత్యం ప్రజల్లో ఉంటూ సేవలు చేస్తున్న సత్తన్నను భారీ మెజా రిటీతో ఆదరించాలని అన్నారు.

ములుగులో బిఆర్ఎస్, బీజేపీకి షాక్

మాజీ మంత్రి జగన్ నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఆహ్వానించిన పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి

నవతెలంగాణ - ములుగు

మాజీ మంత్రి, బీజేపీ నాయకులు పోరిక జగన్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్‌తోపాటు మరో 30 మంది బీఆర్ఎస్ , బీజేపీ నుంచి శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. ఈ ఎన్నికల్లో బాగా కష్టపడి ములుగు నియోజకవర్గంలో సీతక్కను భారీ మెజార్టీతో ఆదరించాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరినవారిలో జగన్ నాయక్ తనయుడు వేణుగోపాల్ నాయక్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన న్యాయవాది ఓరుగంటి రాజేందర్, తోట రాజేందర్, కంచం రాజయ్య, తోట మధుకర్, ఇండ్ల శంకర్, మల్లంపల్లి గ్రామానికి చెందిన లక్ష్మారెడ్డితోపాటు 30 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, నియోజకవర్గ ఇన్చార్జి రవళి రెడ్డి, జిల్లా కిసాన్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ భవేష్ మిశ్రా

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమకు వినియోగించుకునేందుకు ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రం నిర్వహిస్తున్నామని, భూపాల్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 7 పోస్టల్ బ్యాలెట్ బూత్‌లు, పోలిస్ సిబ్బంది కోసం జిల్లా పోలిస్ కార్యాలయంలో 1 పోస్టల్ బ్యాలెట్ బూత్ చేస్తున్నామని అన్నారు. భూపాలపల్లి అసెంబ్లీ నియోజకవర్గంలో 656 మంది, ఇతర నియోజకవర్గంల నుండి 1832మంది మొత్తం 2488మంది ఫారం 12 సమర్పించిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను నవంబర్ 26, 27 తేదీల్లో వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కిరణ్ ఖారే, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి రిటర్నింగ్ అధికారి రమాదేవి, సీపీఓ సామ్యూల్, డీఎఫ్ఓ అవినాష్, డీపీఓ ఆశాలత, తహసీల్ధార్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి 50 మంది చేరిక

కండువాప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ- ములుగు

జిల్లాలోని వెంకటాపూర్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన 50 మంది బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పిసిసి నాయకులు మల్లాడి రాంరెడ్డి, వెంకటాపూర్ మండల అధ్యక్షులు చెన్నూరాజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే సీతక్క కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి సీతక్క మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.నర్సాపూర్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఆరే విజేందర్, బీఆర్ఎస్ మండల ఉపాధ్య క్షులు పసుల రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు చిగు రు రంగారావు, బీఆర్ఎస్ ములుగు సీనియర్ నాయకులు దళిత సేవా సమితి జిల్లా అధ్యక్షులు బొచ్చు సమ్మయ్య, ములుగు మత్య శాఖ ఉపాధ్యక్షులు బండి సదయ్య, బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల కార్యవర్గ సభ్యులు మునిగడుపుల సదానందం, వంగర నర్సయ్య, అందె నరేష్, కిన్నెర కుమార్, పాండవుల సంతోష్, చెవుల సనత్, మేడం హరిప్రసాద్, తళ్లూరి సందీప్, ఓదెల ఆనంద్‌తో పాటు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తా....

తనను అధిక మెజార్టీ తో ఆదరించాలని కోరారు. టీపీసీసీ నాయకులు చల్ల నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, జెడ్పీటీసీ పుష్పలత, ఎంపీపీ బానోత్ విజయ రూప్సి గ్, కొత్తగూడ ఎన్నికల ఇన్‌చార్జి లావణ్య వెంకన్న, బిట్ల శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, కర్ర జనార్దన్ రెడ్డి, సుంకరబోయిన మొగిలి, వెంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు

బండారుపల్లిలో గ్రామ కమిటీ అధ్యక్షులు నెల్లూట్ల రాజయ్య,మాజీ సర్పంచ్ జంజిరాల దేవయ్య ఆధ్వర్యంలో చేరికల సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్ హాజరై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, బీజేపీ యూత్ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరగా కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ.... ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క గెలుపులో భాగస్వాములు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మండల యూత్ అధ్యక్షులు కుక్కల నాగరాజు, మాజీ సర్పంచ్ కక్కేర్ల అశోక్ గౌడ్, ఉప సర్పంచ్ డోంగరి మహేందర్,సీనియర్ నాయకులు అప్పని రామన్న, అప్పని వీరాస్వామి, సముద్రల రామచంద్రు, రాకేష్, గన్నేర్ల భాస్కర్, ఆంబోజ్ వంశీ, బండి మధు, తదితరులు పాల్గొన్నారు.

సీతక్కను ఆదరించడం ప్రాముఖ్యం : కాంగ్రెస్

గోవిందరావుపేట : ప్రతి ఒక్కరిని తన కుటుంబ సభ్యులుగా ఆదుకునే సీతక్కను ఈ ఎన్నికల్లో ఆదరించడం ప్రాముఖ్యమని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి గడపక సుధాకర్ అన్నారు. శుక్రవారం మండలం లోని చల్వాయి గ్రామంలో పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు పెద్దాపురం మొగిలి ఆధ్వర్యంలో గ్రామ ముఖ్య



నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. సుధాకర్ హాజరై మాట్లాడారు. ప్రజా సేవనే పరమావధిగా నమ్ముకున్న సీతక్కపై కొందరు అధికార పార్టీ నేతలు కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి పక్ష ఎమ్మెల్యేగా సీతక్క ములుగు ప్రాంత ప్రజల ప్రతి సమస్యపై అసెంబ్లీలో తన గళం వినిపించారని అన్నారు. అధికార పార్టీ ఆగడాలపై పోరాటం చేశారని అన్నారు. సీతక్కను లక్ష్యం చేసుకొని నయానయీం గ్యాంగ్‌ను ములుగులో దింపి వందల కోట్లు ఖర్చు పెట్టిస్తున్నారని అన్నారు. ఏ అవినీతి చేయని ఒకే ఒక ఎమ్మెల్యే సీతక్క అన్నారు. అన్నదమ్ముల్ల కలిసి ఉంటున్న గిరిజన, గిరిజనేతరుల మధ్య చిచ్చు రాజేస్తు, సీతక్కపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు పట్టాలు చేయలేని వారు ఇప్పుడు కొత్తగా పట్టాలు చేస్తారా ప్రజలు ఆలోచించండి అన్నారు. బీఆర్ఎస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పి కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. పార్టీ అధికారంలోకి వస్తేనే విద్యార్థుల భవిష్యత్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు సాధికారత, రైతులకు పంట రుణమాఫి, కొత్త పంట రుణాలు, క్వింటాలుకు 500 రూపాయల బోనస్, రైతులకు, రైతు కూలీలకు పంట పెట్టుబడికి రైతు బంధు అందిస్తుందని అన్నారు. చల్వాయి భూములను కూడా 5వ బెటాలియన్ కోసం చిన్న, సన్నకారు రైతుల భూములు గుంజుకున్నారని, భూములు కోల్పోయిన వారికి నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు. పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ చాపల ఉమాదేవి, కాసర్ల రాంబాబు, మేకల సుదర్శన్, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎరుపెక్కిన జనగామ

కాంగ్రెస్ పార్టీలు డబ్బు, మద్యం ఖర్చు చేయకుండా ఎన్నికల్లో గెలుపు సాధిస్తారా అని సహల్ చేశారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి అయిన నేను నా గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో ఆదరించాలని కోరారు. అవినీతి జనగామ నియోజకవర్గం నుండి తిరిగి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో ప్రజా సొమ్మును అమ్ముతున్న బిజెపిని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎదుర్కొనేందుకు పార్టీ ఆధ్వర్యంలో ఎర్రజెండా పట్టుకొని ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కేసీఆర్ నియంత నిరంకుశ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని కోరారు. ఈ సభలో సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్, కాసు మాదవి, అర్ఎల్ మూర్తి, హన్మకొండ జిల్లా కార్యదర్శి బోట్ల చక్రపాణి, జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహల్య, రాపర్తి రాజు సాంబరాజు, యాదగిరి, సింగారాపు రమేష్, రాపర్తి సోమయ్య, సిద్ధిపేట జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు



రాళ్ళబండి శశిధర్, సత్తిరెడ్డి, జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్నికల ఏజెంట్ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జనగామ, సిద్ధిపేట జిల్లాల నాయకులు సుంచు విజేందర్ బోడ నరేందర్ ఉపేందర్ చందు నాయక్ , ఎండి అజారుద్దీన్ షబానా వెంకట్ మహెూ అలేటి యాదగిరి చోప్పరి రవి కుమార్ శారద సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ ఎండి దస్తగిరి పాము క్రిష్ణ మూర్తి చిల్పూరు ఎంపీటీసీ వెన్ను కూస కుమార్ రాంసాగర్ సర్పంచ్ తాడురి రవీందర్ వల్లంపట్ల సర్పంచ్ రజిత తదితరులు పాల్గొన్నారు.



మైనార్టీలకు ఇళ్లు నిర్మించేందుకు కృషి



నవతెలంగాణ-గీసుకొండ

బీఆర్ఎస్ మళ్లీ అధికారులకు రాగానే ధర్మన్న కాలనీగా మైనార్టీ కులాలకు చెందిన వారికి గృహాలు నిర్మించే దిశగా కృషి చేస్తానని కార్పొరేటర్ సుంకరి మనిషాశివకుమార్ అన్నారు. 16 వ డివిజన్ కీర్తినగర్‌లో గొదాసి చిన్ని ఆధ్వర్యంలో మైనార్టీలు బీఆర్ఎస్‌లో చేరగా కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మైనార్టీ కులస్తులకోసం కుట్టు మిషన్ కేంద్రాలు ఏర్పాటు చేసి దానికి ఒక ట్యూటర్ ను ఏర్పాటు చేస్తామని దాని ద్వారా అందరూ శిక్షణ పొంది టెక్స్ టైల్ కంపెనీలో ఉపాధి పొందే అవకాశం కల్పిస్తామని అన్నారు. ఈసారి రాబోయే ఎన్నికల్లో ఈ మైనార్టీ కులస్తుల ఓట్లు 100శాతం బీఆర్ఎస్‌కే వేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గోదాసి వీరేశం, నాగరాజు, సునీల్, కుంట రాజు, మైనార్టీ కులస్తులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల సౌకర్యార్థం వరంగల్ కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 26నుండి 28 వరకు 3 నియోజక వర్గాల కు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫెలిసిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి పీ.ప్రావీణ్య తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నర్సంపేట, వర్ధన్నపేట, వరంగల్ తూర్పు నియోజక వర్గాల్లోని రిటర్నింగ్ కార్యాలయాల తోపాటు, పోలింగ్ సిబ్బంది శిక్ష ణ ఇస్తున్న కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెలిసి టేషన్ సెంటర్లను నిర్వహిస్తు న్నామన్నారు. నియోజకవర్గానికి సంబంధించి న వారికి ఒక ఫెసిలిటేషన్ సెంటర్, ఇతర నియోజకవర్గం, జిల్లాలకు చెందిన ఉద్యోగులకు వేర్వేరు ఫెసిలిటేషన్ సెంటర్లను నిర్వహిస్తున్నామని, ఆయా కేంద్రాలలో ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును కూడా విని యోగించు కొంటున్నారని చెప్పారు. దీనికి తోడుగా ఎన్నికల విధులు నిర్వ ర్తించే ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్‌లో వరంగల్ తూర్పు, నర్సంపేట, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించిన పోస్టల్ బ్యాలెట్ ఫిలి సిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆదివారం కూడా ఫెసిలి టేషన్ సెంటర్లు పనిచే స్తాయని, ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు.

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం



నవతెలంగాణ-వరంగల్

క్రీడల్లో గెలుపు ఓటములు సహజం అని వరంగల్ ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ డీ శోభారాణి అన్నారు.సాంకేతిక విద్య శాఖ కమీష నర్ వాకాటి కరుణ గారి ఆదేశాలమేరకు శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ యందు జిల్లా స్థాయి పాలిటెక్నిక్ క్రీడోత్సవాలు అట్టహా సంగా ప్రారంబించారు. గౌరవ అతిధిగా విచ్చేసిన వరంగల్ ప్రభుత్వ బాలికల పాలిటెక్నిక్, ప్రిన్సిపాల్ డీ శోభారాణి హాజరై మాట్లాడారు. పోటీలలో క్రీడా స్ఫూర్తిని చాటాలని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో కూడా రాణించాలని పేర్కొ న్నారు. రెండు రోజుల పాటు జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, షటిల్ బాడ్మింటన్, టేబుల్ టెన్నిస్, అథ్లెటిక్స్ క్రీడల్లో పోటీలను నిర్వహిస్తారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పాలిటెక్నిక్ పోటీలలో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ డాక్టర్ జీ.నటరాజశేఖర్, ఎం.విజయ్‌కుమార్, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

నిజాయితీ నా నైజం... అభివృద్ధే నా ధ్యేయం



- ఇచ్చిన ప్రతీ హామీని అమలుచేశా.. కష్టాల్లో అండగా నిలిచా
- రాయపర్తి మండలం నా కన్నతల్లితో సమానం
- కేసీఆర్ హయాంలో రాష్ట్రం సస్యశ్యామలం
- పాలకుర్తి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-రాయపర్తి

40 ఏళ్ల రాజకీయ ప్రస్థానంలో నిజాయితీనే నా నైజంగా... అభివృద్ధిని నా ఆత్మభిమానంగా చేసుకొని ప్రజాక్షేత్రంలో సేవకుడిగా పనిచేస్తున్నానని పంచాయతీ రాజ్‌శాఖమంత్రి, పాలకుర్తి నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండలంలోని తిర్మలాయపల్లి, రాయపర్తి, గన్నారం, కొండూరు, బురహన్‌పల్లి, కాట్రపల్లి, కిష్టాపురం, మోరిపిరాల, మహబూబ్‌నగర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. మహిళలు బతుకమ్మలు, బోనాలతో ఘనంగా స్వాగతం పలికారు. మహిళల కోలాట ఆటపాటలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా రాజకీయ జీవితంలో అద్భుతపాలన చేసినముఖ్య మంత్రులు ఇద్దరే అని తెలుపుతూ ఒక్కరు తెలుగు ప్రజల ఆరాధ్యుడు ఎన్టీరామారావు మరొకరు తెలంగాణ మహాత్ముడు కేసీఆర్ అని అభివర్ణించారు. సబ్బండ వర్గాలకు ప్రభుత్వ సంక్షేమఫలాలు అందేలా ప్రజాపాలన చేపట్టిన మహానుభావులు కేసీఆర్, ఎన్టీఆర్ అని కొనియాడారు. మహిళా సంక్షేమం కోసం డ్వాక్రా సంఘాల వంటి పథకాలను రూపొందించి విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలోనే కాదు ఎప్పుడైనా ఇచ్చిన హామీని తప్పకుండా అమలు చేసి చూపించా అని తెలిపారు. రాయపర్తి మండల ప్రజలు నా కుటుంబ సభ్యులతో సమానం అన్నారు. నాలుగు దశాబ్దాల ప్రజాక్షేత్రంలోనే మమేకమై గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపిస్తూన్న అన్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా ఉన్నతమైన పాలన కొనసాగిస్తూ జాతీయస్థాయిలో అనేక అవార్డులను రాష్ట్రానికి అందించ అని వివరించారు. 'ఎర్రబెల్లి' చారిటబుల్ ట్రస్ట్ సేవా సంస్థ స్థాపించి కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు సేవలందించ అన్నారు. మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాలు ఏర్పాటుచేసి మహిళ అభ్యున్నత కోసం కషి చేస్తున్నా అని పేర్కొన్నారు. నిరుద్యోగ యువత కోసం ఉద్యోగ మేళాలు ఏర్పాటు చేసి వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న అన్నారు.

లైసెన్స్ మేళా ఏర్పాటు చేసి వాహనదారులకు లైసెన్సులు అందించడం జరిగిందన్నారు. పార్టీలకతీతంగా తారతమ్యం భేదం లేకుండా ప్రజాసేవే పరమావధిగా భావించి ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు, ఆరోగ్య సమస్యతో ఆసుపత్రి పాలైన వారికి అండగా నిలుస్తూ సేవలందిస్తున్న అని ఉద్ఘాటించారు. ప్రాణహిత నదిపై బాబ్లీ ప్రాజెక్టు కడితే మహారాష్ట్ర ప్రభుత్వం గోదావరి నదికి కేవలం 6 నుండి 8 టీఎంసిల నీరు అందుతుంది దాంతో తెలంగాణ ఎడారి అవుతుంది అని బాబ్లీ ప్రాజెక్టు ప్రాంతానికి వెళ్ళి నిరసన చేసి కేసుల పాలు కావడం కూడా జరిగిందని గుర్తుకు చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక ప్రజాపోరాటాలు వేసి.. సేవా కార్యక్రమాలు చేస్తూ దయన్నగా నిత్యం మీ మధ్యలోనే ఉంటున్నా అన్నారు. కనుక ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో గులాబీ విజయ పతాకాన్ని ఎగరవేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ్ గుడిపూడి గోపాల్‌రావు, మండల అభివృద్ధికమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నరసింహనాయక్, రైతు బంధు మండల కోఆర్డినేటర్ సురేందర్‌రావు, ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగుకుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

నగర శివారులో కారులో నగదు దగ్ధం కలకం : పోలీసుల దర్యాప్తు

నవతెలంగాణ-మట్టెవాడ

వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలో కారులో తరలిస్తున్న నగదుకు నిప్పు అంటుకోవ డం కలకలం సృష్టించింది. శుక్రవారం జరిగిన ఈ సంఘటన కు సంబంధించి స్థానికులు పోలీసులు అందించిన వివరాల ప్రకారం ఖమ్మం రహదారి బొల్లికుంట సమీ పాన ఉన్న వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వద్ద కారు ఇంజన్‌లో అక్రమంగా తరలిస్తున్న నగదుకు ఒక్కసారిగా నింపు అంటుకోవడంతో స్థానికంగా ఒక్కసారిగా కలకలం రేగింది. కారులో వెళుతున్న వెళ్తున్న దుండగులు కారు పక్కన ఆపి బ్యానట్ ఓపెన్ చేసి అందులో ఉన్న నగదును ఇంకో కారులోకి హ డావుడిగా డంపింగ్ చేస్తున్న క్రమంలో అది గమనించిన స్థానికులు కేకలు వేయడంతో దుండగులు కొంత నగదును అక్కడే వదిలేసి పరారయ్యారు. రూ.15 లక్షల పైచిలుకు నగదు తరలిస్తున్నట్లుగా స్థానికులు గుసగుసలు ఆడుకుంటున్నారు. నిందితులు వదిలేసిన కొంతనగదు గాలికి అటుఇటు ఎగురగ ప్రజలు ఎవరికి దొరికింది వారు పట్టుకొని పండుగగా ఇళ్లలోకి తీసుకువెళ్లారు. ఘటనకు సంబంధించిన వివరాలు మామునూర్ పోలీసులకు తెలియడంతో అక్కడికి చేరుకొని పూర్తిగా కాలిపోయిన కొంత నగదు కారును పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించిన పారిపోయిన నిందితులను పట్టుకోవడానికి పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న కారు రిజిస్ట్రేషన్ ప్లేట్ నెంబర్‌కు సంబంధించి వివరాలను ఆరా తీస్తున్నట్లు ఏసీపీ సతీష్‌బాబు తెలిపారు.



గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తా : పెద్ది



నవతెలంగాణ-దుగ్గొండి

కల్లబొల్లి మాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీ కరోనా కన్నా ప్రమాదకరమైనదని నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం మండలంలోని కేశవపురం, లక్ష్మీపురం, దేశాయిపల్లి, గుడి మహేశ్వరం, మైసంపల్లి,స్వామి రావుపల్లె, గొల్లపల్లి, గోపాలపురం దుగ్గొండి గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కేశవపురం లోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. గ్రామాల్లో మహిళలు బతుకమ్మ, బోనాలు, మంగళహారతులతో ఘనస్వాగతం పలికారు. లక్ష్మీపురంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. దేశాయిపల్లిలో ఎడ్ల బండ్లతో, డప్పుచప్పుళ్లతో ఊరేగింపు చేశారు. దుగ్గొండిలో భారీ గజమాలతో స్వాగతం పలికారు. పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గ్యారెంటీ లేని కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజలు నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ కాట్ల కోమల భద్రయ్య, మార్కెట్ చైర్మన్ పొన్నంమొగిలి, సుకినే రాజేశ్వరరావు, రాంబాబు, కామిశెట్టి ప్ర శాంత్, తోకలన రసింహారెడ్డి, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వేయిస్తంభాలగుడిలో ప్రపంచ వారసత్వ వారోత్సవం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

భారత పురావస్తు శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వారసత్వ వారోత్సవం ముగింపు సందర్భంగా హనుమకొం డలోని వేయిస్తంభాల గుడిలో క్విజ్, డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. క్విజ్ డ్రాయింగ్ పోటీల్లో హనుమకొండ మర్కాజీ హైస్కూల్, వరంగల్ జిల్లాలోని ఆరెల్లి బుచ్చయ్య ప్రభుత్వ పాఠశాలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా కార్యక్రమానికి ఐబిఎస్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ సూదినేని శ్రీధర్, వేయిస్తంభాల గుడి ప్రధాన అర్చకుడు గంగు ఉపేంద్రశర్మ ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భారత పురావస్తుశాఖ వరంగల్‌సర్కిల్ అధికారి మల్లేశం, కో-ఆర్డినేటర్ నిరంజన్, కక్కర్ల నాగరాజ్‌లు పాల్గొన్నారు. శుక్రవారం వేయిస్తంభాల గుడిలో దాత్రి నారాయణ తులసీ కల్యాణం, అన్నపూజ నిర్వహిస్తారు.



వచ్చేది కారే.. అభివృద్ధి చేసేది కేసీఆరే.. : అరూరి

నవతెలంగాణ-ఐనవోలు



సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించేది బీఆర్ఎస్ కార్తు గుర్తేనని రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేది సీఎం కేసీఆరేనని బీఆర్ఎస్ వర్ధన్నపేట నియోజక వర్గ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచా రంలో భాగంగా ఐనవోలు మండలం రెడ్డిపాలెం, నందనం, కక్కిరాలపల్లి, పెరుమాండ్లగూడెం, పంథిని, పున్నెలు, ఐనవోలు గ్రామాల్లో నిర్వహించిన ప్ర చారంలో అరూరి మాట్లాడుతూ రాష్ట్రంలో ఓట్లుఅడిగే హక్కు కాంగ్రెస్‌కు లే దని ఆరోపించారు. కాంగ్రెస్‌పార్టీ చెప్పే వారంటీ లేని గ్యారెంటీ కార్డును ప్రజ లు నమ్మవద్దని తెలిపారు. ఆచరణ సాధ్యం కానీ హామీల పేరుతో ఓట్లు దం డుకోవాలని చూస్తున్న కాంగ్రెస్ కు డిపాజిట్లు కూడా రాకుండా ప్రజలు తగిన రీతిలో బుద్ధిచెప్పాలని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకెళ్లిందన్నారు.బాధ్యతాయుతమైన బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోతోనే ప్రజలకు భరోసాఅన్నారు. మన సమస్యలు మనమైతేనే పరిష్కరించుకోగలుగుతాం, మనకారు గుర్తుకుఓటేసి మన సారును గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా ఆదరిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి కేసీఆర్, కేటీఆర్‌ల సహకారంతో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, లలితాయాదవ్, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

అధికార యంత్రాంగం ఎన్నికలను పకడ్బంధీగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్



నవతెలంగాణ-సుబేదారి

ఈనెల 30న జరగనున్న ఎన్నికలను జిల్లా అధికార యంత్రాంగం పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్రాలు హనుమకొండ, వరంగల్ జిల్లాల అధికారులకు సూచించారు. సాధారణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో అధికార యంత్రాంగం చేపడుతున్న కార్యక్రమాలపై హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో అధికారులతో సమీక్ష సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసమీక్ష సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్ మిశ్రాలకు హనుమకొండ, వరం గల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీ స్ కమిషనర్ అంబర్‌కిషోర్‌ఝా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, ఇతర అధికారులు పుష్పగుచ్చాలు, పూలమొక్కలను అందించి ఘనం గా స్వాగతం పలికారు. అ నంతరం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లా కలెక్టర్లు జిల్లాల్లో ఉన్న ఓటర్ల వివరాలు, ఎపిక్ కార్డుల పంపి ణీ, పోలింగ్ కేంద్రాల్లో చేసి న ఏర్పాట్లు, ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ, పోస్టల్ బ్యాలెట్, హోంఓటింగ్, పోలింగ్ అధికారులకు అందించి న శిక్షణ కార్యక్రమాలు, ఇప్పటివరకు నమోదైన కేసుల వివరాలు, సీ-విజిల్‌కు వచ్చిన ఫిర్యాదులు, సువిధ యా ప్ ద్వారా ఇచ్చిన అనుమతులు, ఈవీఎం బ్యాలెట్ పంపి ణీ కేంద్రాలు-వాటికి సంబంధించిన ఏర్పాట్లు, మోడల్ పోలింగ్ కేంద్రాలు, పోలింగ్‌శాతాన్ని పెంచేందుకు తీసుకుంటున్న చర్యలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల నియమావళి ఉల్లంఘన కేసుల వివరాలను ప్రత్యేక పరిశీలకులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా నివేదించారు.

ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ మాట్లాడుతూ జిల్లాలో రెండు నియోజకవర్గాలు పూర్తిస్థాయిలో ఉన్నాయని, ఐదు నియోజకవర్గాలు పాక్షికంగా ఉన్నాయన్నారు. జిల్లాలో 249946మంది పురుషఓటర్లు, 258163మంది మహిళా ఓటర్లు, ఇతర ఓటర్లు 15 ఉన్నారని మొత్తం ఓటర్లు 508124 అని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ 84 శాతం పూర్తయిందన్నారు. గత మూడురోజుల పాటు చేపట్టిన హోంఓటింగ్‌లో 97శాతం ఓటింగ్ నమోదైనట్లు తెలిపారు. ఎపిక్‌కార్డుల పంపిణీని వేగవంతం చేసేందుకు పోస్టల్‌శాఖ అధికారులతో సమావేశాన్ని నిర్వహించామని, రెండు రోజుల్లో వాటి పంపిణీని పూర్తవుతుందన్నారు. గత ఎన్నికలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోలింగ్ శాతం తక్కువగా ఉందని, ఈ ఎన్నికల్లో నూటికి నూరుశాతం పోలింగ్ నమోదయ్యే విధంగా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు మిషన్ 29 లో స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.

అనంతరం రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక పరిశీలకులు అజయ్ వి.నాయక్, దీపక్‌మిశ్రాలు మాట్లాడుతూ జిల్లాల అధికారయంత్రాంగం ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఎన్నికల ఏర్పాట్లలో ఏవైనా అసంపూర్తిగా ఉన్నట్లయి తే సరి చేసుకోవాలన్నారు. భారత ఎన్నికల సంఘం నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు . ఎన్నికల నిర్వహణ విషయంలో ఏవైనా సమస్యలు ఉంటే రాష్ట్ర ముఖ్య ఎన్నికలఅధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తాము 24 గంటలు అందుబాటులో ఉంటాం అని అన్నారు. ఎన్నికల విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలన్నారు. జిల్లా పరిధిలో మరిన్ని చెక్ పోస్టు లను ఏర్పాటు చేసి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని నోడల్ అధికారి, సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.ఎ.బారీని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి, ఈస్ట్ జోన్ డిసిపి రవీందర్, డిఆర్ఓ వైవి.గణేష్, డిఆర్‌డిఓ ఆకవరం శ్రీనివాస్‌కుమార్, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇందిరా విజయం ఖాయం

- ఓటమి భయంతోనే కేసులు పెడుతున్న శ్రీహరి
- కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర గెలుపు ఖాయమని ఓటమి భయంతోనే బీఆర్ఎస్ ప్రత్యర్థి కడియం శ్రీహరి కేసులు పెడుతున్నారని కర్ణాటకఉప ముఖ్యమంత్రి డీకే.శివకుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూర్ ఇందిరా సారథ్యంలో ఎస్సీ కమిటీ హాల్ నుండి అమరవీరుల స్తూపం వరకు భారీ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా హాజరైన డీకే శివకుమార్ ప్రజలనుదేశించి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టులో వేలకోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగంచేసి, కమిషన్ల రూపంలో వేల కోట్ల రూపాయలు దండుకొని రాష్ట్రంలో ఆయన నిరంకుశ పాలన కొనసాగిస్తున్నా రని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో కరెంటు విషయంలో ప్రజలను అయోమయంలోనికి తీసుకురావడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలో 6 గ్యారంటీలు అమల్లో ఉన్నాయని, వాటిని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మొదటి సంతకం ఆ ఫైల్ మీదనేపెట్టడం జరుగుతుందని హామీ ఇచ్చారు. దళితముఖ్యమంత్రి చేస్తానని మోసం చేయడమే కాకుండా రైతులకు, విద్యార్థులకు, ఉద్యమకారులకు, అన్నివర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేసిన దాఖలు లేవని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్ల మెంటులో జరిగే సమావేశా ల్లో బిజెపి ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుపై ఆమోదం తెలిపిన విషయం విధితమే అయినప్పటికీ, ప్రధాన మం త్రి నరేంద్ర మోడీ స్వయంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రపంచంలోనే మొట్టమొదటి అవినీతిపరుడు కేసీఆర్ అని చెప్పడం జరిగిందని గుర్తు చేశారు. ఇందుకు నిదర్శనమే వేలకోట్ల రూపాయలను కాళేశ్వరం పేరుతో గోదావరి నదిలో వదిలేసిన సంగతి తెలంగాణ ప్రజానీకం గుర్తించుకోవాలన్నారు. నాసిరకం పనులతో మేడిగడ్డ కృంగిపోయే విధంగా ఈ రాష్ట్రంలో పరిపాలన చేస్తున్నారని, దీన్ని ప్ర తి ఒక్కరు వ్యతిరేకించే విధంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సింగపురం ఇందిరకు అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

అనంతరం సింగపురం ఇందిర మాట్లాడుతూ గతంలో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కడియం శ్రీహరిని బైండ్లోడు అన్న మాటలకు అది ఈరోజు బహిరంగంగా నేను అన్న ట్లుగా సృష్టిస్తూ, నాపై తప్పుడు కేసులను పెట్టడం ఆయన ఓటమి భయంతోనే ఈ కేసులను పెట్టడం జరుగుతుందని హేళన చేశారు. నియోజకవర్గం ప్రజలందరూ కాంగ్రెస్ వైపు మారిపోతున్నారనే నేపంతోనే ఇలాంటి తప్పుడు కేసులను నాపైన కాంగ్రెస్ కార్యకర్తల పైన పెడుతున్నారన్నారు. ఇలాంటి తాటాకు చప్పులకు కాంగ్రెస్ పార్టీ నాయకులే గాని ప్రజలే గాని భయపడేది లేదని సవాల్ విసిరారు. కడియం శ్రీహరి అధికార దాహంతో అధికారమే లక్ష్యంగా దాన్ని దక్కించుకోవడానికి గతంలో ఎదురు తిరిగిన ప్రతీ ఒక్కరిని ఎన్‌కౌంటర్ చేయించిన ఘనత ఆయనదని గుర్తు చేశారు. ఈనెల 30 చేతి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి, వారికి వారి అహంకారానికి తగిన గుణపాఠం చెప్పాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు చారులత, గంగారపు అమృతరావు,జంగా రాఘవరెడ్డి, బొడ్డు వసంత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు యామిని, పిఎసిఎస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, చెల్లేటి కష్ణారెడ్డి, పుట్ట రజనీకాంత్, మాచర్ల రవీందర్, మాజీ ఎంపీటీసీలు అంకం రాజకుమారి, జాలిగాపు లక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షులు దుర్గయ్య, మినుముల సురేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

నిరాధార ఆరోపణలపై చర్యలు తీసుకోవాలి : కడియం శ్రీహరి



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి ప్రచార సభలలో, ఇతర సమావేశాలలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నదని బీఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు కేంద్ర ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల ప్రచారాలలో తీవ్రమైన నేరారోపణలు చేసేటప్పుడు సంబంధించిన ఆధారాలు చూపకుండా ఆరోపణలు చేయవద్దని అందులో పేర్కొన్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్లు చేయించానని,అవినీతికి పాల్పడ్డానని, స్థానికుడినికాదని, తరచూ కుల ప్రస్తావన చేస్తూ మాట్లాడుతున్నారని వాటినన్నిటినీ ఖండిస్తున్నామన్నారు. ఈ విషయంపై ఎన్నికల రిటర్నింగ్ అధికారి, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిపై చట్టపరమైన చర్యలు గైకొనాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, సర్పంచ్ పోగుల సారంగపాణి, సురేష్ కుమార్, మల్లేష్, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ స్వామి నాయక్, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతి కుమార్, జీడి రమేష్, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.





కడియం శ్రీహరికి పలు సంఘాల మద్దతు

నవతెలంగాణ-జఫర్‌గడ్

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి తెలంగాణ రాష్ట్ర కార్మిక సమైక్య సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు తెలంగాణ రాష్ట్ర కార్మిక సమైక్య రాష్ట్ర అధ్యక్షులు కలకోట రామన్న తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర కార్మిక సమైక్య విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు కలకోట భాస్కర్ మాట్లాడుతూ కడియం శ్రీహరికి రాష్ట్ర కార్మిక సమైక్య మద్దతు ప్రకటిస్తూ శ్రీహరి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిలుముల్లా సుజాత, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చింతల యాకన్న, జనగామ జిల్లా అధ్యక్షులు కలకోట భాస్కర్, ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ సుధాకర్, భీమయ్య, సోమయ్య, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బండ ప్రకాష్ ఆదేశాల మేరకు ముదిరాజ్ సంఘం కడియం శ్రీహరికి మద్దతు ప్రకటించినట్లు మత్ససొసైటీ జిల్లా చైర్మన్ నీల రాజు ముదిరాజ్ ప్రకటించారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ముదిరాజ్ సమావేశంలో బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరికి మద్దతు ప్రకటించినట్లు ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అన్నెపు పద్మ అశోక్, జిల్లా మత్స్య సొసైటీ డైరెక్టర్ యాట రాజ్‌కుమార్, ముదిరాజ్ సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు, డైరెక్టర్‌లు చవనబోయిన కుమార్, అన్నెబోయిన ఉప్పస్వామి, తిప్పారబోయిన కృష్ణ,కుక్కల సారంగం, అన్నెబోయిన సంపత్, దర్గయ్య, రమేష్, కృష్ణ, పరుశురాములు, నర్సింగం, యాట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

అమ్మను ఆశీర్వదించండి

నవతెలంగాణ-లింగాలగణపురం



ఈ ఎన్నికల్లో అమ్మ ఇందిరను అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాని అభివృద్ధి చేస్తామని సింగపురం ఇందిర కూతురులు అర్పిత, అలేఖ్యలు కోరారు. శుక్రవారం మండలం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి సింగాపురం ఇందిరా గెలుపుకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిర కూతురు అర్పిత, అలేఖ్య మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాలు ఆర్థికాభివృద్ధి సాధించుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు చిటకోరు సంపత్, మండలాధ్యక్షులు కొల్లూరి శివకుమార్, అన్ని గ్రామాల యూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

పల్లా రాజేశ్వర్ రెడ్డిని ఆశీర్వదించండి

- మాజీ మంత్రి పొన్నాల సతీమణి అరుణదేవి

నవతెలంగాణ-జనగామ



బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య సతీమణి అరుణదేవి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం జనగామ పట్టణంలోని 13 వార్డులో టిఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి సతీమణి నీలిమ, ఆ వార్డ్ కౌన్సిలర్ మల్లిగారి చంద్రకళ రాజు, పానుగంటి ప్రవీణ్ లతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరగాలంటే టిఆర్ఎస్ అధికారంలోకి రావాల్సిందే అన్నారు. అందుకోసం పల్లా రాజేశ్వర్ రెడ్డి కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మహిళ అధ్యక్షురాలు చంచరపు పల్లవి, మిద్దెపాక లెనిన్, నల్ల వినోద్, గంగ, భవాని, సౌడ శాంతి, మెడ గంగ, బోట్ల పుష్ప, తాటికాయల యాదమ్మా తదితరులు పాల్గొన్నారు.

మసీదును మరింత అభివృద్ధి చేస్తాం

- రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



మసీదును మరింత అభివృద్ధి చేస్తామని రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఇర్రి రమణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మసీదులో ముస్లీం సోదరులను బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలిపాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డిని గెలిపించినట్లయితే మసీదును మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. వీరి వెంట ఎండి అజీమ్, వైస్ ఎంపీపీ కల్లూరు అనిల్ రెడ్డి, నాయకులు జావిద్, జిల్లా సందీప్, పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు : బీఆర్ఎస్ అభ్యర్థి కడియం

నవతెలంగాణ-లింగాలఘనపురం



కాంగ్రెస్, బీజేపీ పార్టీలను నమ్మవద్దని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే మాత్రం మన జీవితాలలో మనమే నిప్పులు పోసుకున్నట్లని, నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీకష్ట సుఖాలలో పాలు పంచుకుంటా సేవ చేసే అవకాశం కల్పించండని ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్సీ కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలో కళ్లెం, సిరిపురం, జీడికల్, గుమ్మడవెల్లి, బండ్ల గూడెం, గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా కడియం శ్రీహరికి గ్రామ ప్రజలు ఘనస్వాగతం పలికారు. కళ్లెం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు బీఅర్ఎస్‌లో చేరారు. జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ కృష్ణవేణి శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు కన్నయ అధ్వర్యంలో బీఅర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి కడియం ఆహ్వానించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ కరెంట్, సాగు, తాగు నీటి కష్టాలను పోగొట్టి సంక్షేమ పథకాలను అందిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటున్న బీఅర్ఎస్‌కు అండగా నిలవాలని కడియం కోరారు. గతంలో ఉన్న తెలంగాణకు నేటి తెలంగాణకు ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్, బీజేపీలను నమ్మద్దని కారు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని కోరుకోవాలన్నారు. నియోజకవర్గ ఓటర్ల ఆత్మగౌరవానికి ఏలాంటి భంగం కలుగకుండా, వారి విలువ పెంచేలా కృషిచేస్తానని అన్నారు. కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయన్నారు. నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాలక్ష్యం అని, మీరు ఇచ్చిన అవకాశంతో ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మీకు ఏనాడు తలవంపులు వచ్చేలా నడుచుకోలేదన్నారు. నిజాయితీతో పని చేసి మీరు మెచ్చేలా పనిచేశానని కడియం శ్రీహరి అన్నారు. జీడికల్ గ్రామము నుండి 20మంది కాంగ్రెస్ నాయకులు బీఅర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, ఎంపీపీ జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కిరణ్, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మా రెడ్డి, ఉపసర్పంచ్ నగేష్, నాగేందర్, శ్రీవారి, విష్ణు, ఉపేందర్, మల్లేశం, యాదగిరి, ఆంజనేయులు, భాగ్యలక్ష్మి, రాజు, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రమౌళి, మదార్, కార్యకర్తలు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



ఎన్నికల సంఘటనలు పర్యవేక్షణ చేయాలి

- రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక జనరల్ అబ్జర్వర్ అజయ్ వినాయక్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ సాధారణ 2023ఎన్నికలకు సంబంధించి ప్రతీ సంఘటనలు జిల్లా అధికారులతో పాటు రాష్ట్ర అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రత్యేక జనరల్ పర్యవేక్షణ అధికారి అజయ్ వినాయక్, ఐఏఎస్ అధికారి, ప్రత్యేక పోలీస్ పర్యవేక్షణ అధికారి ఐఏఎస్ అధికారి దీపక్ మిశ్రా, జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికార కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూం వీడియో సర్వే లైన్స్ సిస్టం, ఫ్లైస్ థీమ్స్ పనితీరును మీడియా సెంటర్ మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ సెల్, సోషల్ మీడియా మానిటింగ్ సెల్‌లను ఆయన పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులను పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని మూడు నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల వ్యయ జనరల్ పరిశీలన వివరాలు నోడల్ అధికారులు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ జిల్లాలోని మూడు నియోజకవర్గాలు జనగామ పాలకుర్తి స్టేషన్‌ఘన్‌పూర్ పరిధిలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక విభాగ నోడల్ అధికారులను నియమించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం పక్కగా విధులు నిర్వహించి భద్రత చర్యలు తీసుకొని పకడ్బందీగా విధులు నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ స్టేషన్ ద్వారా వారు స్పెషల్ అబ్జర్వకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప ఎన్నికల అధికారి సువాసిని, ఎలక్ట్రానిక్ మోడల్ ఆఫీసర్ సయ్యద్ స్మైల్ వినోద్ కుమార్, ఏసీబీలు ఎన్ఐసి జాయింట్ డైరెక్టర్ కె.రాంప్రసాద్, ఈడీఎం దుర్గాప్రసాద్, ఈవో రాంప్రసాద్, విక్రం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

ముస్లీం సోదరుల మద్దతు కోరిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని మసీదులో శుక్రవారం ముస్లిం సోదరులకు కలిసి కాంగ్రెస్ పార్టీకి మధు ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ముస్లీం సోదరులకు అండగా నిలిచిందన్నారు. ఈ సారి రాష్ట్రంలో అధికారం చేపట్టబోయేది కాంగ్రెస్ పార్టీయేనని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్, ఎండి గౌస్, వార్డ్ మెంబర్ కోడూరు మహాత్మాచారి, మండల ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య, గోలి బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను ఓటు ఆయుధంతో చిత్తుగా ఓడించాలి

- ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు వెంకట నారాయణ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేసీఆర్‌ను ఓటు ఆయుధంతో చిత్తుగా ఓడించాలని ఉద్యమకారుల వేదిక రాష్ట్ర నాయకులు, విశ్రాంత అధ్యాపకులు కూరపాటి వెంకట నారాయణ అన్నారు. ప్రజాధనం దోచుకుని మరలా ప్రజల వద్దకు వస్తున్న దోపిడీ పాలకులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దోపిడీ పాలన అంతం చేద్దాం.. తెలంగాణను రక్షించుకుందామని, దుష్టపాలన అంతం, ఉద్యమకారుల పంతం నినాదమే ధ్యేయమన్నారు. కేసీఆర్ కుటుంబపాలన నుంచి రక్షించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు.సామాజిక న్యాయం కోసం రాష్ట్ర ప్రజలే బీఆర్ఎస్ దుష్ట పాలనను ఓటు ద్వారా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సబ్బండ వర్గాలు ఏకమై కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సోమ రామమూర్తి, సీహెచ్ కుమారస్వామి, అక్కినపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యార్థి దశనుంచే ఉన్నతంగా ఆలోచించాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

విద్యార్థి దశనుంచే ఉన్నతంగా ఆలోచించిన్నప్పుడే భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదుగుతారని సెయింట్ థామస్ పాఠశాల ప్రిన్సి పాల్ కేసీ జాన్ బన్నీ అన్నారు. తమ పాఠశాలలో పదో తరగతి వరకు చదివి, ఇండియన్ ఇంజినీరింగ్ సర్వీసెస్ (ఐఈఎస్)లో తొలిసారిగా 42వ ర్యాంకు సాధించిన చిలువేరు అభిషేక్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పట్టుదలతో శ్రమిస్తే ఎదైనా సాధించగలమని, గొప్పస్థాయికి చేరుకోవాలంటే ఉపాధ్యాయుల కంటే, తలిదండ్రుల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు. ఈకార్యక్రమంలో చిలువేరు రాంప్రసాద్, స్పందన ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొగుదుం పురం కిషోర్, ఉపాధ్యాయులు గిరిధర్, సరిత, సురేందర్, నతానియెల్‌పాల్గొన్నారు.



జఫర్‌ఘడ్ మండలాన్ని హనుమకొండ జిల్లాలో కలపాలి

నవతెలంగాణ-జఫర్‌గడ్

రాజకీయ పార్టీల స్వార్థం కోసం జాఫర్గడ్ మండలాన్ని జనగామ జిల్లాలో కలిపారని, వెంటనే హనుమకొండ జిల్లాలో కలపాలని ఆర్‌పిఐ (రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా) పార్టీ స్టేషన్‌ఘన్పూర్ అభ్యర్థి మారపాక రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు.అభివృద్ధిలో మండలం పూర్తిగా వెనుకబడి ఉన్నదని అలాగే పక్కనే ఉన్న హనుమకొండ జిల్లాలో జఫర్‌ఘడ్ మండలాన్ని కల్పకుండా మండల ప్రజలకు దూరంగా ఉన్న జనగామ జిల్లాలో కలిపి మండల వాసులకు ఎమ్మెల్యే రాజయ్య, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి తీవ్ర అన్యాయం చేశారని ఆయన విమర్శించారు. జఫర్గడ్ మండలాన్ని హన్మ కొండ జిల్లాలో కలిపేవరకు తాను ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని, ప్రతిఒక్కరు తన కుట్టుమిషన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

ఈవీఎం, వీవీ ప్యాట్లను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-మరిపెడ

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి 101-డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ సెయింట్ ఆగస్టీన్ స్కూల్‌లో స్ట్రాంగ్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక సందర్శించి ఈవిఎం, వివి ప్యాట్‌లను పరిశీలించారు. శుక్రవారం డోర్నకల్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో ఈవిఎం, వివి ఫ్యాట్‌లను పరిశీలిస్తూ సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మరిపెడ మండలంలోని అబ్బాయిపాలెం, బీచ్‌రాజుపల్లి, ధర్మారం గ్రామాలలోని ఏర్పాటు చేసిన పోలింగ్‌స్టేషన్లో వసతుల కల్పనలను కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు సమాచార స్లిప్పులు పంపిణీ పై కలెక్టర్ బిఎల్‌ఓలను ప్రశ్నించగా 100% పూర్తి చేశామని తెలిపారు. కలెక్టర్ వెంట సహాయ రిటర్నింగ్ అధికారులు శ్రీనివాసరావు, సునీల్ రెడ్డి, సైదులు, మరిపెడ ఎంపీడీవో దన్సింగ్, బిఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మసీదు ఏరియా, సినిమా హాల్ బజార్, బీసీ కాలనీ, విజయలక్ష్మి టైల్స్ ఏరియాలో ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, సీనియర్ నాయకులు వెంకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, యాకూబ్, రామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకెళ్తున్న బీఆర్ఎస్

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని బాలాజీపేట గ్రామ పంచాయతీలో బీఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, సర్పంచ్ వాంకుడు జగన్ అధ్వర్యంలో ఇల్లందు నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి హరిప్రియ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటి ప్రచారంలో కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి భానోత్ హరిప్రియ నాయక్‌ను గెలిపించాలని ప్రజలను కోరారు. కేసీఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ఉద్దేశించి హరిప్రియ చేసిన అభివృద్ధిని ఉద్దేశించి ఓటర్లకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని నాయకపల్లి గ్రామానికి మాజీ సొసైటీ చైర్మన్ గోపిశెట్టి చిన్న మల్లయ్య, మాజీ ఎంపీపీ గోపిశెట్టి పిచ్చమ్మ, మాజీఎస్సారెస్పీ డైరెక్టర్ గోపిశెట్టి భాస్కర్‌లు బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ స్టేట్ జనరల్ సెక్రటరీ ఎండి యాకుబ్ పాషా, యూత్ నాయకులు బుడిగే సతీష్ గౌడ్‌లు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని కొత్తపేట గ్రామ పంచాయతీ నుంచి ఇల్లందు నియోజకవర్గం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్య సమక్షంలో శుక్రవారం పిసాచట్టం చైర్మన్ వట్టం వెంకటేష్, వట్టం శ్రీను,ఈసం లక్ష్మయ్య, దారం పెద్ద వీరెంకుల్, పొలబాయిన నాగేశ్వరావు, ఈసం కొండల్, ఈసం రాజు, బుర్ర సతీష్, ఉపేందర్, మిస్ రామయ్య కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, గ్రామ నాయకులు బొమ్మకంటి రాంబాబు, పిసా చట్టం కార్యదర్శి బానోతు రాజు, పెనుగొండ పుల్లయ్య, చల్లా సురేష్, దానసరి భద్రయ్య, బోడ సాయి, జంపాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో చేరికలు...

మండలంలోని కొత్తపేట గ్రామపంచాయతీలో గ్రామ పెద్దలు కాంగ్రెస్ నాయకులు పెండ్యాల శివయ్య ఆధ్వర్యంలో కొత్తపేట వార్డ్ నెంబర్ మట్ల హైమ కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, కాంగ్రెస్ గ్రామ నాయకులు బొమ్మకంటి రాంబాబు, పిసా చట్టం కార్యదర్శి బానోతు రాజు, వార్డ్ మెంబర్ చల్లా సురేష్, వార్డ్ మెంబర్ కృష్ణ, పెనుగొండ పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ కుటుంబ దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలి

- తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం
- నా కుటుంబం జోలికి వస్తే ఖబర్దార్ ఎర్రబెల్లికి ఝాన్సీ హెచ్చరిక
- ఎర్రబెల్లి బెదిరింపులకు భయపడేది లేదు అభ్యర్థిని యశస్విని రెడ్డి
- ఈ సారి కేసీఆర్ గెలిస్తే మన పీకలు కొరికేస్తాడు : తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-తొర్రూరు

ఒళ్ళు కాలిపోతున్నా జై తెలంగాణ అంటూ యువత ప్రాణాలు అర్పించి, ఆత్మ బలిదానాలు చేసి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కేసీఆర్ కుటుంబం దోచుకుంటుందని వారి దోపిడీ నుండి తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ జన సమితి అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం రెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణంలోని చాకలి ఐలమ్మ ప్రాంగణంలో మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభలో అశేష జనవాహిని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు చెందాల్సిన తెలంగాణ సంపదను, రాష్ట్ర వనరులను కేసీఆర్ కుటుంబం ఒక్కటే దోచుకు తింటుంది అని ఆరోపించారు. రాష్ట్రంలో ధరణిని తీసుకువచ్చి హైదరాబాదు చుట్టుపక్కల ఉన్న ఎనిమిది వేల ఎకరాలను కేసీఆర్ తన పేరు పై,తన అన్యాయులపై చేయించుకున్నారని, రాష్ట్రంలో మద్యం, ఇసుక దందాతో కోట్లను దండుకుంటున్నారన్నారు. ఈ రాష్ట్ర సంపద ప్రజలందరికీ చెందాల్సి ఉండగా ఒక కేసీఆర్ కుటుంబం అనుభవిస్తుందని, కేసీఆర్ కబంధహస్తాల నుండి రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజలు ఆత్మ గౌరవంతో బతకాలంటే కెసిఆర్ కుటుంబం దోపిడీ నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవాలని, కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని అన్నారు.

ఎర్రబెల్లి నా కుటుంబం జోలికి వస్తే ఖబర్దార్ : ఝాన్సీ, రాజేందర్ రెడ్డి

ఎర్రబెల్లి దయాకర్‌రావు నా అమెరికా కుటుంబం జోలికివచ్చిన,పాలకుర్తి నియోజక వర్గంలో నా ప్రజల జోలికి వచ్చిన ఖబర్దార్ అని హెచ్చరించారు. అమెరికాకు తిరిగి వెళ్లడానికి రాలేదని పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి అంతు చూడడానికే వచ్చానని, ఎర్రబెల్లిని ఓడగొట్టి పాలకుర్తి నుండి పంపించాలని పిలుపు నిచ్చారు. 40 సంవత్సరాలు ఈ ప్రాంతంలో సొంత డబ్బులతో సేవ చేస్తున్నామని, అలాంటి సేవను కూడా ఎర్రబెల్లి దయాకర్ రావు అడ్డుకుంటున్నాడని, అందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి కాంగ్రెస్ పార్టీ ద్వారా వచ్చామని తెలిపారు. ఎర్రబెల్లి కుటుంబానికి నా కుటుంబానికి ఆకాశానికి నేలకు ఉన్న వ్యత్యాసం ఉందన్నారు. పాలకుర్తి ప్రజలు చేతి గుర్తుకు ఓటు వేసి యశస్విని రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.





ఎర్రబెల్లి ఆటలు ఇక సాగవు : కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి

పాలకుర్తి నియోజకవర్గంలో ఇక ఎర్రబెల్లి ఆటలు సాగవు అని, ప్రజలు ఎవరూ భయపడవద్దని నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. 15 సంవత్సరాలుగా నియోజకవర్గానికి ఎర్రబెల్లి చేసిందేమీ లేదని, ప్రజలను మోసం చేస్తూ మభ్యపెడుతూ భూ కబ్జాలు, కమిషన్లు దండుకుంటున్నాడని ఆరోపించారు. 1200 మంది ఆత్మ బలిదానంతో సాధించుకున్న తెలంగాణ కల్వకుంట్ల కుటుంబానికి బంధీ అయిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. దొడ్డి కొమరయ్య, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో నయా నిజం కేసీఆర్‌ను దగాకోరు దయాకర్‌రావులను ఓడించి ఇంటికి పంపియ్యాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు.

ఎర్రబెల్లి ఓటమిని ఎవరు ఆపలేరు : తీన్మార్ మల్లన్న

తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్, కేటీఆర్, పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమిలను ఎవరు ఆపలేరని తీన్మార్ మల్లన్న అన్నారు. ఈసారి రాష్ట్రంలో టిఆర్ఎస్ గెలిస్తే ప్రజల పీకలు కొరికేస్తారని ఆరోపించారు. రాష్ట్రంలో వైన్స్ షాపులు పెట్టేవారు కావాలా..? విద్యా, వైద్యం అందించేవారు కావాలో..? ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. కేసీఆర్ అబద్దాలకోరు అని, తెలంగాణ ఇస్తానని మాట ఇచ్చి నిలుపుకున్న నాయకురాలు సోనియా గాంధీ అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిని యశస్విని రెడ్డి 30 వేల మెజారిటీతో గెలుస్తుందని తన సర్వేలో తేలిందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి బలరాం నాయక్, ఎర్రబెల్లి స్వర్ణ, డాక్టర్ అనుమాండ్ల రాజేందర్ రెడ్డి, ఏఐసీసీ పరిశీలకులు, నాయకులు హరిప్రసాదరావు, గంజి విజయపాల్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, గంజి దేవేందర్ రెడ్డి, ఆరు మండలాల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

అసెంబ్లీలో గళం విప్పే అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-గార్ల



నిరంతరం ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల మధ్యలో ఉన్న దుగ్గి కృష్ణను ఎమ్మెల్యే గా గెలిపించి అసెంబ్లీలో ప్రజల తరపున గళం ఇప్పించేందుకు అవకాశం కల్పించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు కందునూరి కవితా, మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌లు కోరారు. ఇల్లందు నియోజకవర్గ సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి దుగ్గి కృష్ణ గెలుపును కోరుతూ సీపీఎం అధ్వర్యంలో గురువారం గార్ల, ముల్కనూరు,ముత్తితండా,రాంపురం,నగరం గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కవితా మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ఆదివాసీ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు చేస్తూ వాటి పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉన్న దుగ్గి కృష్ణను అధిక మెజర్టీతో గెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని చెప్పారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని నిరంతరం పోరాటాలు చేస్తున్న సిపిఎం అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో జిల్లా కమిటీ సభ్యులు భూక్య హరినాయక్, నాయకులు వి.వెంకటేశ్వర్లు, ఇమ్మడి గోవింద్,జక్క సత్యం,ఆర్.శ్రీను, జి.వీరభద్రం, వెంకటరెడ్డి, శంకర్ తదితరులు ఉన్నారు.

ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించండి

- మంత్రి సత్యవతి రాథోడ్

నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ పగటి కలలు కంటుందని ఆరు గ్యారంటీల సంగతేమిటో గాని మొదట ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించాలని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ కార్యాలయంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో తుస్సు అన్నదని, ఆరు గ్యారెంటీలు పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలు చేస్తుందని కాంగ్రెస్ మాయమాటలు ఎవరు నమ్మరని, మళ్లీ తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వమే ముఖ్యమంత్రి మూడో సారిగా కె.చంద్రశేఖరరావు అవుతాడని ధీమా వ్యక్తం చేశారు. నేడు గూడూరులో మంత్రి హరీష్ రావు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాలోత్ కవిత, టిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, ఎండి కాసిం, వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, ముక్క లక్ష్మణరావు, మండలాధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్, జిల్లా నాయకులు బీరవెల్లి వేణుగోపాల్ రెడ్డి, సంపత్ రావు, కటార్ సింగ్, చీదురు వెంకన్న, రేగ వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల కార్యకర్తలు సర్పంచులు ఎంపీటీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

ఎమ్మెల్యే అభ్యర్థి రమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-రేగొండ



భూపాలపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని రావులపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గండ్ర వెంకటరమణ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ గడపగడపకు తిరిగారు. ఈ సందర్భంగా మోడెం ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. నియోజకవర్గాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ప్రతి పల్లెలో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు, అంతర్గత రోడ్లు నిర్మించారాని, స్మశాన వాటికలు, డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారని అన్నారు. అభివృద్ధిని చూసి రమణారెడ్డిని ఆదరిస్తే మరింత ముందుకు తీసుకువెళ్తారని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న బిఆర్ఎస్ ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మైస సుమలత బిక్షపతి, నాయకులు గోగుల అశోక్ రెడ్డి, మహమ్మద్ తాజుద్దీన్, మేకల రాజు, మేకల శంకర్, గూటం బుచ్చి రెడ్డి, పున్నాం కుమార్, గుటొజు కిషన్ చారి, మైస బాలయ్య, మైస బాబు, మండల జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభ్యుడు వెంకటస్వామి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ 3వ వార్డ్ సభ్యులు బీముని వెంకటస్వామి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ చేతుల మీదుగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మహాదేవ పూర్ పట్టణ అధ్యక్షులు కూరతోట రాకేష్, కొక్కు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకుడు నరేందర్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మంథనిలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సమక్షంలో బొమ్మాపూర్‌కి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బండం నరేందర్ శుక్రవారంకాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది: ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-మల్హర్

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. మండలంలోని నాచారం గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి దొగ్గేల సంపత్ తల్లి దొగ్గేల మల్లీకాంబ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న శ్రీధర్‌బాబు శుక్రవారం మండల ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావుతో కలిసి బాధిత కుటుంబాన్ని పరమార్శించి, అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. అనంతరం మృతురాలి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, మాజీ ఎంపీపీ ఇస్నపు రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, రాహుల్, గ్రామశాఖ అధ్యక్షుడు కన్నూరి రవి, కబూత్ కమిటీ అధ్యక్షుడు కన్నూరి అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బండ రఘు, వెంకన్న, మామిళ్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేసీఆర్ ఆశీర్వాద సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-రేగొండ

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు రేగొండ, గోరికొత్తపల్లి మండలాలలోని అన్ని గ్రామాల నుంచి ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, గోరి కొత్తపల్లి మండల అధ్యక్షులు మటికే సంతోష్ ఆధ్వర్యంలో అన్ని గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు మండల కేంద్రంలో ర్యా లీగా వచ్చారు. అనంతరం లా రీలు, డీసీఎంలు, బొలెరో టాటా ఏసీ, ఇతర వాహనాల్లో భూపా లపల్లికి వెళ్లారు. ఈకార్య క్రమంలో జడ్పిటిసి సాయిని విజయ ముత్యం, వైస్ ఎంపీపీ కుందూరు ఉమారాణి విద్యాసాగర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞాన్ రావు, రైతుబంధు జిల్లా కోఆర్డి నేటర్ హింగే మహేందర్, జిల్లా నాయకులు మోడెమ్ ఉమేష్ గౌడ్, కొల్గురి రాజేశ్వర్‌రావు, జడ్పి కోఆ ప్షన్ సభ్యులు రహీం, నాయ కులు సామల పాపిరెడ్డి, మైస భిక్షపతి, కోలేపాక భిక్షపతి, కేసిరెడ్డి ప్రతా పరెడ్డి, అయిలీ శ్రీధర్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE AT WARANAGAL
E.P.NO. 36 OF 2023
IN
ARB NO. 613 OF 2013

Between :
Shiram City Union Finanance Limited... ...DHR
and
Susheel Kumar Boddu and others ...JDR

Jdr2) Sathya Narayana Chary Sri Ramoju, S/o : Shanmukachary Occ: Deputy Thahasildar at MRO office,Kannaiahgudem(m), mulugu (D) # 1-7-437,Revenue Colony, Subedari.

Whereas DHR company above E.P for recovery of Award amount against you for relief of SALARAY ATTACHMENT of you, these to give you notices that you are to appear before this court in person or by a pleader on this **13th day of December, 2023, at 10.30 A.M.** To show cause why execution should not be granted.

// BY ORDER OT THE COURT //
NALLELLA SURENDER
NALLELLA SUHAS
Dt:23-11-2023 Advocate for Dhr.

బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధునే ఎమ్మెల్యేగా గెలిపించండి





నాయకుల విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని మజీద్ ప్రార్థన మందిరాల వద్ద బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధు కు మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మైనార్టీ విభాగం మండల అధ్యక్షులు సాజీద్, ఉప సర్పంచ్ సల్మాన్‌ఖాన్ ఆధ్వర్యంలో ముస్లిం పెద్దలకు కేసీఆర్ మ్యానిఫెస్టో- పుట్ట మధు కారు గుర్తుపై విస్తృత ప్రచారం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతి బాపు మాట్లాడుతూ కారు గుర్తుకే ఓటు వేసి పుట్ట మధును ఎమ్మెల్యేగా గెలిపించాలని, ప్రతి ఒక్కరికీ ఓటు ఒక ఆయుధం లాంటిదమీకు సేవ చేస్తాననే నాయకుడు పుట్ట మధన్న కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

వచ్చేది కేసీఆరే.. అభివృద్ధి చేసేది పుట్ట మధే

మల్హర్‌రావు:

వచ్చేది కేసీఆరే, అభివృద్ధి చేసేది పుట్ట మధే అని బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు పంథకానీ చంద్రకళ, సోషల్ మీడియా ఇంచార్జి అక్కినేని సుమన్‌లు అన్నారు.మంథని ఎమ్మెల్యే గా పుట్ట మదుకర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం మండలంలో ఎడ్లపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు అభివృద్ధి సంక్షేమం పుట్ట మధూకర్‌తోనే సాధ్యమవు తాయనన్నారు.

ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మంథని బాపు, అక్కినవేని రాధ శ్రీనివాస్, తోట స్వరూప రమేష్, పుట్ట మధు యువసేన మండల అధ్యక్షులు పిలమరి నరేష్ నాయకులు తోట సత్యనా రాయణ, మంథని బుచ్చయ్య, తోట రాజ సమ్మయ్య, వేల్పుల రాజేందర్, కుక్కల రాజబాబు, కునారపు శ్రీనివాస్, జనగామ రాజేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కావాలా.. బీఆర్ ఎస్ కావాలో ఆలోచించండి..

మహదేవ్‌పూర్:

మండల కేంద్రంలో వ్యవసాయ చేనులల్లో బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజక వర్గ సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అన్కరి ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగా అంటే రైతులకి 24 గంటల విద్యుత్‌ను ఇస్తూ ఇస్తు, రైతు బంధు సహాయం చేస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తున్న రైతు బాంధ వుడు కెసిఆర్ ప్రభుత్వం కావాలా, 3 గంటల కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ఆలోచించాలన్నారు. మంథని నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గా పోటీ చేస్తున్న పుట్ట మధుకర్ కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని రైతులను రైతు కూలీలను విజ్ఞప్తి చేశారు.

ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సగార్ల రవీందర్, కాళేశ్వరం దేవ స్థానం డైరెక్టర్ కలికొట దేవేందర్, బిఆం ఎస్ పార్టీ యూత్ నియోజవర్గం ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, నాయకులు కొక్కు పున్నం, పెండ్యాల నర్సింహ స్వామి , రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలి





ఆరుగ్యారంటీలపై విస్తృత ప్రచారం

మహదేవ్‌పూర్:

మహాదేవ్‌పూర్ మండలంలోని బీరసాగర్, కన్నెపల్లి, కాలేశ్వరం, పుసుకుపెళి గ్రామాలలో డీసీసీ ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తూ, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి శ్రీధర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ఈసందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మాజీ సింగల్ విండో చైర్మన్ వామన్‌రావు, షాహిన్ ఉల్లాఖాన్, వరప్రసాద్, ఇర్షాద్ ఖాన్, షాకిర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండలం ఎనకాపల్లి, కిష్టారావుపేట గ్రామాలలో మహాదేవపూర్ జడ్పీటీసీ గుడాల హరుణ శ్రీనివాస్, మహిళామండలి అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పిట్టల చంద్రమౌళి, మాజీ సర్పంచ్ పర్శబోయిన లచ్చయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు గంగుల దుర్గయ్య వార్డుమెంబర్ బీసుల సురేష్ సీనియర్ నాయకులు సిగినేని శ్రీనివాస్, ముక్కెర వెంకటి, సాల్పలా రమేష్ ములకలరమేష్, బీసుల లక్ష్మినారాయణ బీసుల రవి, ముక్కెర వెంకటస్వామి, సోల శ్రీనివాస్, వేముల పర్వాతాలు, మహిళా వార్డు మెంబర్ బీసుల పద్మ, మహిళా అధ్యక్షురాలు, మహిళలు పాల్గొన్నారు.

గోవిందరావుపేట:

విజయవంతంగా కాంగ్రెస్ పార్టీ గడపగడపకు ఎన్నికల ప్రచారం శుక్రవారం మండలంలోని చల్వాయి గ్రామంలో గ్రామ ఉప సర్పంచ్ క్లస్టర్ ఇంచార్జ్ తెల్ల హరిప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం కొనసాగింది. ప్రతి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అకాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ గోవిందరావుపేట, మండల్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పడిదల సాంబయ్య, మండల మహిళా ప్రధాన కార్యదర్శి సామ శ్రీలత, మాజీ సర్పంచ్ మేకల సుదర్శన్, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొన్నం సాయి, బీజ్జా సురేష్, తోకల అనిల్ కంకణాల నరసయ్య, పీరీల శీను కాసర్ల రమేష్, సిపిఐ పార్టీ నాయకులు తదితర పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మండలంలోని ఎనకాపల్లి, కిష్టారావుపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించారు.

ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గెలుపుకై ప్రార్థనలు

మహదేవ్‌పూర్:

మండల కేంద్రంలో శుక్రవారం నమాజ్ అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీగా కదిలారు. మహాదేవపూర్ మండల కేంద్రంలోని మజీద్‌లలో ఏఐసీసీ కార్యదర్శి, మాజీ మంత్రి, మ్యానిఫెస్టో చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు గెలుపు కొరకై ప్రార్ధనలు చేశారు.

ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి దేవేందర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బొమ్మపూర్ గ్రామానికి చెందిన పుప్పిరెడ్డి దేవేందర్ రెడ్డి ఇటీవల మహాదేవపూర్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నిక కాగా శుక్రవారం శాలువాతో



ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో పాటు మహాదేవ:పూర్, బొమ్మపూర్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ముమ్మర తనిఖీలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలో పోలీసుల తనికీలు విస్తతమయ్యాయి ఎన్నికలు సమీపిస్తున్న వేళా మావోయిస్టు యాక్షన్ టీం కదలిక జరుగుతున్నాయని అందిన సమాచారం మేరకు శుక్రవారం ఎస్సై గోదరి రవికుమార్ నేతత్వంలో పోలీసులు సమస్యాత్మక ప్రదేశాలను జల్లెడ పట్టారు. ముక్యంగా గోదావరి పరివాహక ప్రాంతాలు, పెర్రీ పాయింట్లలో తనికీలు చేశారు. ఈ సంధర్బంగా ఎస్సై రవికుమార్ మాట్లాడుతూ మావోయిస్టు సభ్యులు మహేష్, కరుణాకర్, మహేందర్, సునీల్, కిశోర్ లతో కూడిన యాక్షన్ బందం వెంకటాపురాం కర్రెగుట్టల ప్రాంతంలో తిరుగుతుందని పక్కా సమాచారం వచ్చిందని తెలిపారు. ఈ సమాచారం మేరకే మండలంలో ముమ్మరంగా తనికీలు చేస్తున్నట్లు వెల్లడించారు. రహస్యంగా సంచరిస్తున్న యాక్షన్‌టీంకు సంబంధించిన సమాచారం ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని రవికుమార్ కోరారు.





జయశంకర్ ఫౌండేషన్ ఆర్థికసాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

భూపాల్‌పల్లి జిల్లా కేంద్రంలోని ఎల్బీనగర్ కాలనీకి చెందిన కాజిపేట్ సుమలత-నరేష్ దంపతులకు ఇద్దరు పిల్లలు పాపకు 7 సంవత్సరాలు, బాబుకు ఐదు సంవత్సరాలు ఉంటాయి. వీరి సొంత గ్రామం రేగొండ మండలం జూబ్లీనగర్ అక్కడి నుండి బతుకుతెరువు కోసం భూపాలపల్లి కి రావడం జరిగింది గత 5 సంవత్సరాల నుండి భూపాలపల్లిలోనే రూమ్ కిరాయి తీసుకొని పెయింటింగ్ కూలి పని చేసుకుంటూ పిల్లలను చదివిస్తూ పెంచుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారు. పోయిన సద్దుల బతుకమ్మ రోజున పాప, వారి బాబు కలసి టపాసులు పేల్చుకుంటూ ఆడుతుండగా ప్రమాదవశాత్తు టపాసులు పేల్చిన మంటల వల్ల వారి పాప అక్షయ వేసుకున్న బట్టలపై పడి కాలు నుండి నడుము వరకు డ్రెస్‌తో సహా మొత్తం చర్మం కాలిపోవడంతో వెంటనే హనుమకొండలోని ఆస్పటల్ కు తీసుకెళ్లారు. చికిత్స నిమిత్తం పాపకు కొన్ని రోజులు టైం తీసుకుని సర్జరీ చేయాలని కొంత డబ్బులు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పడంతో పేదరికంతో బాధపడుతూ దిక్కుతోచని స్థితిలో జయశంకర్ ఫౌండేషన్ వారినకీ ఫోన్ చేయడంతోనే వెంటనే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ పౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి వారి పాప పరిస్థితి చూసి బాధపడి తక్షణ సహాయం కింద 5,000 వేల రూపాయల ఆర్థిక సాయం చేసి అలాగే వారి పాపకు మేమే ట్రీట్మెంట్ చేపిస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోచన్న, యూత్ ఇంచార్జ్ చింతకింది రాజు, నిన్నెలా రాకేష్, జోడ స్వామి, తదితర సభ్యులు పాల్గొన్నారు

పెద్దంపేటలో ఫ్లాగ్‌మార్చ్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని పెద్దంపేట గ్రామంలో శుక్రవారం ఎస్సైరాజకుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఎన్నికల దష్ట్యా మహదేవపూర్ ఎస్సై రాజ్‌కుమార్ అసిస్టెంట్ కమాండెంట్ సిబ్బందితో కలిసి పెద్దంపేట గ్రామంలోని అన్ని వీధుల గుండా మార్చ్ నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో మహదేవపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాళేశ్వరం గోదావరి నదికి సర్పహారతి.. ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో కార్తీక మాసం పంచరత్నాలు సందర్భాన్ని పురస్కరించుకొని రెండవ రోజు కార్తీక శద్ధ ద్వాదశి శుక్రవారం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో దేవస్థానం నుండి బయలుదేరి గోదావరి నది వద్దకు వెళ్లి నదీ హారతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని గోదావరి నదిలో ప్రధాన అర్చకులు త్రిపు రాంకృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఉప ప్రధానార్చకులు శ్రీరాంభట్ల ప్రశాంత్‌శర్మ వేదపండితులు బైకుంఠపండా, సుబ్రమణ్య శర్మ, అర్చకులు సర్పహారతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు అడప సమ్మయ్య, సూపరిండెంట్ బి.శ్రీనివాస్, గ్రామస్తులు భక్తులు, రాజరాజేశ్వర సేవ సమితి సభ్యులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు

కాంగ్రెస్ మండల మహిళ ప్రధాన కార్యదర్శిగా నాగరాణి

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల మహిళ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొండంపేట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణను నియమించినట్లుగా మండల అధ్యక్షురాలు కొండ రాజమ్మ తెలిపారు.శుక్రవారం జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ మేనిపేస్టో చైర్మన్, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఉత్తర్వులు జారీచేసినట్లుగా తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన మంథని దుద్దిళ్ల ఎమ్మెల్యే శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు, ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,మండల కాంగ్రెస్ అద్యక్షుడు బడితేల రాజయ్య,జెడ్పిటిసి ఐత కోమల,మండల మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ,యూత్ అధ్యక్షుడు గడ్డం క్రా%శీ%తి లకు నాగరాని ప్రత్యేకంగా కతజ్ఞతలు తెలిపింది. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు, శ్రీధర్ బాబు గెలునకు తనవంతుగా కషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, డిజె శ్రీనివాస్, మామిడి కొండయ్య,పోటు ప్రభాకర్ రెడ్డి,ఏనుగు లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే: ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌బాబు

ఎన్నికల ప్రచారంలో అడుగడుగునా జన నీరాజనాలు

నవతెలంగాణ-మల్హర్‌రావు



రాష్ట్రంలో త్వరలో రాబోయేది కాంగ్రెస్ ప్రభు త్వమేని జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ మేనిఫెస్టో చైర్మన్,మంథని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. అసెంబ్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని రుద్రారం, శభాష్ నగర్, జంగిడిపల్లి, ఎడ్లపల్లి, కోయ్యూర్, వల్లెంకుంట, ఇప్పలపల్లి గ్రామాల్లో మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, వైస్ ఎంపిపి బడితేల స్వరూప రాజయ్యతో కలిసి శుక్రవారం గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా శ్రీధర్ బాబుకు అడు గడుగునా పూలవర్షం కురిపిస్తూ ప్రజలు జన సందోహంగా తరలివస్తూ ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా దుద్దిళ్ల మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో శంకుస్థాపన చేసిన చిన్న కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చి రైతాంగాన్ని ఆదుకు ంటామన్నారు. ప్రతీ ఏడాది జూన్ 2 నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్ ప్రకటించి, సెప్టెంబర్ 17 లోపు నియామకాల పూర్తి చేస్తా మన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, యూత్, మహిళ కార్యకర్తలు పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, డిసిసి అధ్యక్షుడు ప్రకాష్‌రెడ్డి, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ జంగిడి శ్రీనివాస్, మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ప్రధాన కార్యదర్శి వేల్పుల రవి, సర్పంచ్ జనగామ స్వరూప బాపు, ఎంపిటిసి ఏనుగు నాగరాని, నాయకులు జంగిడి సమ్మయ్య,సెవెందర్, డిజె శ్రీనివాస్, కొండయ్య, భోగే మల్లయ్య, చిగురు సదయ్య పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మంథని మండలంలోని దుబ్బపల్లే, బెస్తపల్లే, చిల్లపల్లే, సిరిపురం గామాల్లో ఏఐసీసీ సెక్రెటరీ, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అంటేనే నమ్మకం.. హామీలిస్తే అమలు చేసి తీరుతామన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేస్తామని, కాంగ్రెస్ అధికారంలోకి రాగనే మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే కొత్త రేషన్ కార్డులు ఇవ్వడంతో పాటు రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధి.కారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుం దన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే చేస్తుందన్నారు. రైతులకు మెరుగైన కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉం దని, రైతులకు ఉచితంగా విద్యుత్తును కాంగ్రెస్ ప్రభు త్వమే అందించిందన్నారు. ఈకార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి వాకింగ్ ఏరియాలో ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తా: బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్

నవతెలంగాణ-మల్హార్ రావు

బారత రాజ్యాంగంలో రాసుకున్నట్లుగా ప్రతి మనిషి అన్ని సౌకర్యాలతో మానసిక ప్రశాంతంగా జీవించాలన్నట్లుగా మంథనిలో మంచి వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తానని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథని లో వాకర్స్, ఓపెన్‌జిమ్ అసోసియేషన్ సభ్యులతో అల్పాహార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వాకర్స్, జిమ్ అసోసియేషన్ సభ్యులు సమిష్టిగా తనను ఆశీర్వదించేందుకు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ మట్టిలో పుట్టిన బిడ్డగా మీ కళ్ల ముందే ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎమ్మెల్యే, జెడ్పీచైర్మన్‌గా ఎదిగానని, ఆనాటి నుంచి ఈనాటి వరకు ఈమట్టిని ఏవిధంగా ప్రేమిస్తున్నానో అభివృద్ధికి ఎలా పరితపిస్తున్నానో చూస్తున్నారన్నారు. ఇప్పటికే బొక్కలవాగును మినీట్యాంక్‌బండ్‌గా, చెక్‌డ్యాం నిర్మాణం, చెరువులు, గ్రౌండ్‌లను సుందరీకరించి,



వాకింగ్ ట్రాక్స్‌లు, లైటింగ్‌లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. నాలుగేండ్లు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అనేక విధాలుగా మంథని అభివృద్ధికి బాటలు వేశామని తెలిపారు. మంథని ప్రజల అభిష్టం మేరకు ప్రతి వాకింగ్ ఏరియాలో ఓపెన్ జిమ్‌లు, మహిళలకు ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే ఔటర్‌రింగ్ రోడ్డు వేసి నాలుగు ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి ఆలోచనలు చేస్తున్నామని ఆయన వివరించారు. ఆరోగ్యమే మహాభాగ్యమనిపెద్దలు చెప్పినట్లుగా మంథని ప్రజలకు మంచి ఆరోగ్యం, మంచి వాతావరణం కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో ఇబ్బందులను అందరం చూశామని, అలాంటి పరిస్థితులు రాకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండేలా మంచి వాతావరణం కల్పించేలా దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. నాయకుడంటే ఆకాశం నుంచి ఊడిపడేవాడు కాదని, ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించి ప్రభుత్వానికి ప్రజలకు అనుసంధానంగా ఉండేవాడని ఆయన వివరించారు. ఇప్పటికే పదేళ్లలో తాను ప్రజల అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలు కల్పించానని ఆయన తెలిపారు. మీ దీవెనలు, ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలిచి మంథనిని సుందరీకరించి మంచి వాతావరణం కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం వాకర్స్, జిమ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను శాలువాతో సన్మానించారు.



మండలం అభివృద్ధి చెందాలంటే నాగజ్యోతి గెలవాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

అన్ని రంగాల్లో మండలం అభివృద్ధి చెందాలంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నాగజ్యోతి గెలవాలని మండల కోఆప్షన్ సభ్యుడు ఎండి బాబర్ అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ప్రజలను తరలించారు. ఈ సందర్భంగా ఎండీ. బాబర్ మాట్లాడుతూ అధికారంలో లేని ఎమ్మెల్యేలలను ఎన్నుకొని చాలా నష్టపోయామన్నారు. ఈసారి అలాంటి అవకాశం ఇవ్వకుండా చేసిన తప్పును సరిదిద్దుకునే విధంగా టిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతిని గెలిపించి మండల అభివృద్ధిలో భాగస్వాములు అవుదామన్నారు. మన జీవితాలు జ్యోతిలా వెలగాలంటే నాగజ్యోతి గెలవాలన్నారు. ఈకార్యక్రమంలో బాలాజీనగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బాధితురాలికి పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

నవతెలంగాణ-మంగపేట

అనుకోకుండా ఓయువతి పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కేవలం ఒకే ఒక గంటన్నరలో దొరకబట్టి ఆయువతికి అప్పగించి శభాష్ అనిపించుకున్నాడు కానిస్టేబుల్ రాజ్‌కుమార్. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. భాద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల గ్రామానికి చెందిన రెడ్డిస్వరూప శుక్రవారం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీమల్లూరు హేమాచలలక్ష్మి నరసింహస్వామిని దర్శించుకునేందుకు కుటుంబసమేతంగా వచ్చింది. క్రమంలో స్వరూప అనుకోకుండా రాజుపేట, కోమటిపల్లి మార్గమధ్యలో తన మొబైల్ పోగొట్టుకుంది. పోయిన మొబైల్‌ను వెతుక్కుంటూ వెళ్తున్న స్వరూప బ్రాహ్మణ పల్లి చెక్ పోస్ట్ వద్ద ఎన్నికల విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ రాజ్‌కుమార్‌కు విషయం తెలిపింది. విషయం తెలుసుకున్న రాజ్ కుమార్ మొబైల్‌ను ట్రేస్ చేసి కేవలం గంటన్నరలో వెతుకులాడి స్వరూపకు మొబైల్‌ను అప్పగించి అందరిచేత శభాష్ అనిపించుకున్నాడు. కేవలం గంటన్నర వ్యవధిలో మొబైల్‌ను ట్రేస్ చేసి పట్టుకున్న కానిస్టేబుల్ రాజ్ కుమార్‌ను స్థానిక ఎస్సై గోదరి రవికుమార్ అభినందించారు. సుమారు రూ.25000 విలువ చేసే తన సెల్ ఫోన్‌ను తిరిగి తనకు అప్పగించిన కానిస్టేబుల్ కు స్వరూప కృతజ్ఞతలు తెలిపింది.

ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కాటారం పోలీసులు

నవతెలంగాణ-కాటారం

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ కాటారం పోలీసులు కేంద్ర బలగాలు మండల కేంద్రంలో ఫ్లాగ్ మార్చి నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర సాయుధ బలగాలతో పాటుగా పోలీస్ స్టేషన్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు కవాత్ (ర్యాలీ) నిర్వహించారు. ఈనెల 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ప్రజలు అధైర్య పడకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కేంద్ర బలగాలతో సన్నద్ధం ఉన్నట్లు కాటారం సీఐ రంజిత్ రావు తెలిపారు. ఈకార్యక్రమంలో మహాముత్తారం ఎస్సై దాసరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మొగులు...గుబులు



ప్రారంభం కానీ కొనుగోలు కేంద్రాలు

ఎన్నికల బిజిలో అధికారులు, ప్రజాప్రతినిధులు

ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఓ వైపు ఎన్నికల బిజిలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉండగా మరోవైపు రైతన్నలు రేయింబవళ్ల శ్రమించి పండించిన ధాన్యం పంటలను అమ్ముకోవడానికి కల్లాల్లో ధాన్యాన్ని అరబోశారు.ఒక పక్కా కొనుగోలు కేంద్రాలు ప్రారంభకాక మరోపక్క మొగులు మబ్బులు కమ్ముకరావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం రాత్రి, శుక్రవారం తెల్లవారుజామున చిరు జల్లులు సైతం పడటంతో చేతికచ్చిన పంటలు ప్రకతి ప్రకోపంతో ధాన్యం తడిసి నష్టం జరుగుతుంధోమోని రైతుల గుండెల్లో గుబులు మొదలైంది.ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి ధాన్యాన్ని విక్రయించాలని మండల రైతులు కోరుతున్నారు.

గతంలో...

మండలంలో వానాకాలంలో 15.456 ఎకరాల్లో వరి పంట సాగయింది.దాదాపు 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు వద్ద కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. దీనిని దష్టిలో ఉంచుకొని మండలంలో ఈ సారి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో మాత్రమే 20 కొనుగోలు కేంద్రాలు ప్రారంబించాలని తాడిచెర్ల పిఏసిఎస్ పాలక వర్గం ఎంసి సమావేశంలో జిల్లా ఉన్నతాధికారులు తీర్మానం పంపినట్లుగా సమాచారం. డిసిఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు వద్దని, అలా జరిగితే పిఏసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు మొత్తమే చేయమని పాలకవర్గం కమిటీ మెంట్ అయినట్లుగా తెలుస్తోంది.గతంలో డిసిఎంఎస్ ఆధ్వర్యంలో దాదాపు 9 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు.

గతంలో 19 కొనుగోలు కేంద్రాలు ..

మండల వ్యాప్తంగా పిఏసిఎస్,డిసిఎంఎస్ ఆధ్వర్యంలో గతంలో 19 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించారు. ఈ ఖరీప్ వరి పంటలు కోతలు మొదలైన ఇంకా ఒక్క కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభం చేయలేదు. దీంతో రైతులు ధాన్యాన్ని పొలాల్లోనే అరబోస్తున్నారు.గన్ని బ్యాగులు సైతం రెడీగా తెలుస్తోంది.మండలంలో దాదాపు 10 శాతం మేర ధాన్యాన్ని రైతులు ఇప్పటికే దళారులకు విక్రయించినట్లుగా తెలుస్తోంది.రైతుల అవసరాన్ని ఆసరా చేసుకుని దళారులు అందినంత దండుకుంటు దగా చేస్తున్నారు. మిల్లర్లతోపాటు ప్రయివేటు వ్యక్తులు కూడా ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. కొందరు రైతులే స్వయంగా ధాన్యాన్ని గంగారాం కొనుగోలు కేంద్రానికి,రైస్ మిల్లుకు తరలిస్తున్నారు.ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలు గ్రేడ్-1కు రూ.2.203, గ్రేడ్-2కు రూ.2.183 ధర ఉంది. కానీ దళారులు రూ.1800 నుంచి రూ.1900 లకే కొనుగోలు చేస్తున్నారు.దీంతో క్వింటాలకు రూ.200 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు.



1/70 యాక్టు రాజ్యాంగ విరుద్ధం

దేబర్ కమీషన్ సూచనలు పాటించాలి

: మాజీ ఐపీఎస్ అధికారి మన్నెం నాగేశ్వరరావు

నవతెలంగాణ-మంగపేట

షెడ్యూల్ ఏరియాలోని గిరిజనేతరుల పట్ల మత్యు పాశంగా తయారయిన 1/70 యాక్టు రాజ్యాంగ విరుద్ధమని మండలం లోని బోరునర్సాపురం గ్రామ వాసి సిబిఐ మాజీ డైరెక్టర్, మాజీ ఐపిఎస్ అధికారి మన్నెం నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని బోరునర్సాపురం గ్రామంలో గిరిజనేతరుల ఐక్య వేదిక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన నాగేశ్వరరావు మంగపేటలో నెలకొన్న 1/70 యాక్టు అనిచ్చిత పరిస్థితుల పై తొలిసారి ఆయన తన గళం విప్పారు.1/70 యాక్టు షెడ్యూల్ ఏరియాలోని గిరిజనేతర భూముల విషయంలో దేశంలోని పలు రాష్ట్రాల్లో కొన్ని వెసులుబాట్లు ఉన్నప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేసిన 1/70 యాక్టు గిరిజనేతరుల కు వారి భూముల పై వారికి హక్కు లేకుండా చేస్తుందన్నారు. గిరిజనేతరులు వారి భూములను కేవలం గిరిజనులకే అమ్మాలి అనే నిబంధన మత్యు పాశంగా మారిందన్నారు. షెడ్యూల్ ఏరియాల ఏర్పాటు విషయంలో ఏ ప్రాంతంలో నైతే 50 శాతం గిరిజనులు ఉంటారో ఆ ప్రాంతాలను మాత్రమే షెడ్యూల్ ఏరియాగా ప్రకటించాలని 1961సంవత్సరంలో దేబర్ కమిటీ చేసిన సిపారుసులను అనుసరించి ఏర్పాటు చేయాలని రాజ్యాంగంలో పొందుపరిచిన ప్పటి ఆ విషయాన్ని విస్మరించి అందుకు విరుద్ధంగా గిరిజనులు ఇరవై ,ఇరవై ఐదు శాతం వున్నా కూడా షెడ్యూల్ ఏరియాలను ఏర్పాటు చేస్తున్నారని వాపోయారు. గిరిజనుల్లో బంజారాలు, గుత్తికోయ, ఆదివాసీలు, గొండులు అని రకరకాలుగా ఉన్నప్పటికీ వీరిలో బంజారాలు మాత్రమే రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివద్ధి చెందా రని దానికి కారణం వారు గిరిజనేతరులతో సఖ్యతగా ఉండడమే అనిపేర్కొన్నారు. కలిసి ఉండే ప్రజల మధ్య 1/70 చట్టం కలహాలు సష్టిస్తుందని పేర్కొన్నారు. మంగపేట మండలంలో గిరిజన జనాభా ఎంత ఉందో తెలుసుకుని 1/70 చట్టంలో సవరణలు చేసి ఈ ప్రాంత ప్రజల మధ్య సఖ్యత చెడకుండా చూడాలని,దేబర్ కమీషన్ సూచనల ప్రకారం షెడ్యూల్ ఏరియాగా ప్రకటించాలని, ఈ ప్రాంత రాజకీయ ప్రతి నిధులను నాగేశ్వరరావు వేడుకున్నారు.



బీఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-మహాదేవపూర్

మంథని నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి బారీ చేరికల పర్వం కొనసాగుతోంది. మహాదేవ పూర్ మండలం అంబట్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తోపుచర్ల సులోచన, వావిలాల రాజేశ్వరి, వెంకటి, రాజయ్య, పుట్ట స్వామి, పోచయ్య వారితో పాటు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి మంథని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ కండువాలు కప్పి బీఆర్ఎస్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు, అంబటి పెల్లి మహదేవపూర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రచారాలపై దృష్టి సారించాలి

కాటారం సిఐ రంజిత్ రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎన్నికల ప్రచారంపై దష్టి సారించాలని కాటారం సీఐ కొయ్యూర్ పోలీసులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని కొయ్యూర్ ప్రధాన రహదారిపై ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడారు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు ఎలాంటి ప్రలోబాలకు గురికాకుండా నిర్బయంగా ఓటు వినియోగించుకోవాలని సూచించారు. పల్లెల్లో గుర్తుతెలియని,కొత్తవారు కనిపిస్తే వెంటనే పోలీసులు సమాచారం ఇవ్వాలన్నారు.ముఖ్యంగా యువత పెడదారిన వెళ్లి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూర్ ఏఎస్ఐ కుమారస్వామి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ములుగు జిల్లాకేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీర్వాద సభ జరిగింది. పార్టీ నేతలు, కార్యకర్తలు, నాయకులు , ప్రజలు బారీగా హాజరై బడే నాగజ్యోతికి మద్దతు తెలిపారు. నవతెలంగాణ-ములుగు





నకిలీ అయ్యప్పలకు దేహశుద్ధి

వారిని పట్టుకున్న అయ్యప్ప సేవా సమితి

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటిడిఏ

పుణ్యక్షేత్రాలు ,అయ్యప్ప గుళ్ళ మందిరాల నిర్మాణం పేరుతో వసూళ్లకు పాల్పడుతున్న నకిలీ అయ్యప్పలను ఏటూరు నాగారం అయ్యప్ప సేవా సమితి సభ్యులు పర్వతాల లాలయ్య, గౌరిశంకర్, పెండ్యాల ప్రభాకర్, మల్లికార్జున్‌లు పట్టుకొని దేహశుద్ధి చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలువురు వద్ద నుంచి కొంత మొత్తాన్ని ఆ ఇద్దరు వ్యక్తులు డబ్బులను వసూలు చేశారు. అయ్యప్పసేవా సమితి సభ్యులు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా తల్లాడ గ్రామానికి చెందిన నీడుగొండ వెంకటేశ్వర్‌రావు, గంజాయి శ్రీనివాస్‌లు అయ్యప్పస్వామి మాల ధరించి చందాల వసూళ్లకు పాల్పడ్డారు. ఇదే క్రమంలో వారు అయ్యప్పస్వామి మాలధరించి వారు దీక్షలో తప్పుడు పనులు చేస్తున్నట్లు గుర్తించి వారిని విచారించగా అసలు విషయం బయట పడిందన్నారు. శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రావులు గత వారం రోజుల నుంచి చుట్టూ పక్కల మండలాల్లో బైక్‌పై తిరుగుతూ ఏటూరునాగారంలోని గౌరిరాజా లాడ్జీలో ఉంటున్నారు. ఏటూరునాగారంలో మల్లికార్జున్ వద్దకు వచ్చి రూ.500 వసూలు చేశారు. ఆ గుడి ఎక్కడ కడుతున్నారని, అన్నదానం ఎక్కడ జరుగుతుందని చందా ఇచ్చిన వారు ప్రశ్నించారు. వారి బ్యాగులో తనిఖీలు చేయగా గుట్కా ప్యాకెట్లు లభించడంతో వారు దొంగ దీక్ష తీసు కున్న అయ్యప్పస్వామి మాలధారులని గుర్తించడంతో వారిని తమ సభ్యులు పట్టుకున్నామన్నారు. వారి ఫోన్‌లు, బ్యాగులు తనిఖీ చేయగా వారి వద్ద రూ.50,000 ఉన్నట్లు గుర్తించామన్నారు. నగదును, ద్విచక్ర వాహనాలతో పాటు ఆ ఇద్దరిని ఏటూరునాగారం పోలీస్‌స్టేషన్‌కు సేవా సమితి సభ్యులు అప్పగించారు. వీరిపై విచారణ చేపట్టి ఇలాంటి దొంగ స్వాములు మళ్లీ గ్రామాల్లో తిరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సేవా సమితి సభ్యులు పోలీసులను కోరారు.





జయశంకర్-భూపాలపల్లి జిల్లాలో శుక్రవారం బీఆర్ఎస్ ఆశీర్వాద సభ జరిగింది. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారాగా పాల్గొన్నారు. బీఆర్ఎస్ అధినేతతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు. నవతెలంగాణ-భూపాలపల్లి



మావోయిస్టులు ఘాతుకం...

నవతెలంగాణ-మహదేవపూర్

మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా సర్జా గడ్ జాంబియా పంచాయితీ పరిధిలోని టిటోడా గ్రామంలో గురువారం రాత్రి మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. ఇన్ఫార్మర్ గ్రామ పోలీస్ పటేల్ లాల్సు వెడ్ దాను ఇన్ఫార్మర్ నెపంతో శుక్రవారం చంపారు. పోలీసులకు ఇన్‌ఫార్మర్‌గా వ్యవహరిస్తుండటంతోనే చంపామని పేర్కొంటూ అక్కడ ఓ లేఖ వదిలి వెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడిని గా గుర్తించారు. మతదేహం వద్ద లభించిన లేఖను స్వాధీనం చేసుకున్నారు. కాంట్రాక్టర్లకు సహకరిస్తూ అమాయక గిరిజనుల ఖనిజ సంపదను దోచుకునే విధంగా గ్రామ సర్పంచ్ తో పాటు పలుకుబడి కలిగిన వ్యక్తులతో కలిసి అన్యాయం చేస్తూ కాంట్రాక్టర్లు పోలీసులకు ఇన్ఫార్మర్గా వ్యవహరిస్తున్నాడని పేర్కొన్నారుఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
జనగామ
శనివారం | నవంబర్ 25, 2023 | www.navatelangana.com

అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయకూడదు : ఏఎస్ఐ



నవతెలంగాణ-దేవరుప్పుల

స్మార్ట్‌ఫోన్‌లలో అనవసరమైన లింక్‌లను ఓపెన్‌చేసి ఓటిపిలను ఎవరికి షేర్ చేయరాదని ఏఎస్ఐ సదానందం అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ రాపోలు ప్రభాకర్ అధ్యక్షతన సైబర్‌నేరాలపై అవగాహన సదస్సును స్థానిక పోలీస్‌స్టేషన్ వారి ఆధ్వర్యంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుల్స్ శ్రీనివాస్, యాకూబ్, రైటర్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగాయని, విద్యార్థులు అందరూ స్మార్ట్ ఫోన్ ఉపయోగించేటప్పుడు, ఏలాంటి లింక్స్ ఓపెన్ చేయరాదని, మీకు ఫలానా కంపెనీ నుండి బహుమతి వచ్చింది, మీకు జాబ్ ఇప్పిస్తాము ఓటిపి చెప్పండి, మీ బ్యాంకు ఖాతా లాక్ అయినది, మీ కేవైసీని అప్డేట్ చేయండి, లాంటి ఫేక్ మెసేజ్‌లకు, ఫోన్ కాల్స్‌కు రెస్పాండ్ కారాదని తెలిపారు. ప్రిన్సిపల్ ప్రభాకర్ మాట్లాడుతూ అమ్మాయిలు మీ ఫొటోస్ ఫేసు బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌లో పెట్టకూడదని, అపరిచిత వ్యక్తులతో ఫొటోస్ షేర్ చేయకూడదని తెలిపారు. నేరాలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీఓ అరుణాకర్, లెక్చరర్స్ భాస్కర్, రాధిక హరిత, చైతన్య, రహీమున్నీసా శ్రీను, రవీందర్, మహేష్, ఆదర్శ, ఉదయ్, వెంకన్న, విద్యార్థులు రహేన, ఫెరోస్ పాల్గొన్నారు.

అవినీతి అభ్యర్థులను ఓడించండి



నవతెలంగాణ-గూడూరు

అవినీతి రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి నీతి నిజాయితీ గల బహుజన వాదానికి పట్టం కట్టాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ బలపరిచిన కామ్రేడ్ జాటోత్ బిచ్చ నాయక్ కెమెరా గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంసిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి కార్యదర్శి కామ్రేడ్ కంచ వెంకన్న అన్నారు. శుక్రవారం గూడూరు మండల ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ అవినీతి అవకాశవాద రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించి నీతి నిజాయితీ గల బహుజనువాదానికి పట్టం కట్టాలని కోరారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నమూనా బ్యాలెట్‌లో సీరియల్ నెంబర్ 6లో కెమెరా గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్, బందెల వీరస్వామి, కటకం బుచ్చిరామయ్య, దయ్యాల కుమార్, గుగులోతు బాలు ,బాదావత్ శీను తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలి

- **జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్**

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడాలని జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్ అన్నారు. నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీళ్ళు నిధులు నియామకాలు నినాదంతో ప్రజలు ఆశించిన తెలంగాణను కేసీఆర్ అహంకార దర్పంతో, కుటుంబ పాలనతో,పదేండ్ల పాలనలో తెలంగాణను ఆగం చేసిండని విమర్శించారు. ప్రజలకు ఉచిత పథకాలు ఎరచూపి వేల కోట్ల కమీషన్లు నొక్కి, మరలా ప్రజల్ని మభ్యపెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని, ఓటు ద్వారా ఓడించాలని అన్నారు. నియోజక వర్గంలో ఇద్దరూ ఉప ముఖ్యమంత్రి స్థాయి నాయకులు ఉన్నప్పటికీ ఇద్దరి వర్గపోరుతో, స్వార్థ రాజకీయాలు చేశారే తప్ప ప్రజలకు మేలు చేసింది ఒక్కటి కూడా లేదన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు జరిగిందాని దుయ్యబట్టారు. ఇప్పటికైనా బీఆర్ఎస్‌ను ఓడించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దేవి సాంబరాజు, నాయకులు తంగళ్ళపల్లి భాస్కర్, సింగపురం శ్రీను, నక్క ప్రవీణ్, బొడ్డు సునీల్, వెల్దండి సుధాకర్, బొడ్డు భగత్, తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

- **తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్**



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండల కేంద్రాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు బుల్లి సారయ్య అధ్యక్షతన రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈసం సుధాకర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా వెనకబడిన మారుమూల ఏజెన్సీ ప్రాంతమైనటువంటి గూడూరు, కొత్తగూడా, గంగారం, బయ్యారం, గుండాల మండలాలను కలిపి డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాలు, ఆదివాసి గ్రామాలకు గూడెంలకు షెడ్యూల్ హోదాలు కల్పించలేదని. న్యాయస్థానాలు, డిగ్రీ, పీజీ, న్యాయ కళాశాల, వ్యవసాయ కళాశాల, గిరిజన విద్యాలయాలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు, సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి, కల్తీ వీరస్వామి, కిరణ్, మల్లికార్జున్, సాంబయ్య, వజ్రయ్య, జంపయ్య, నరసయ్య పాల్గొన్నారు.

ఎర్రజెండాను గెలిపించండి

- **సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి రమేష్ రాజా**

నవతెలంగాణ-దేవరుప్పుల

అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంనుంచి ఎర్ర జెండాకు ఓటేసి గెలిపించాలని సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా కోరారు.శుక్రవారం మండలంలో ధర్మపురం, దేవరుప్పుల, కామారెడ్డి గూడెం, సీతారాంపురం, కడవెండి గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షేక్ బందగీ, దొడ్డి కొమురయ్య స్థూపల వద్ద నివాళులర్పించారు. ఆయా గ్రామాల ప్రజలను కలిసి విప్లవోద్యమ చరిత్ర కలిగిన గడ్డపై ఎర్రజెండా వారసత్వాన్ని నిలబెట్టాలన్నారు. 25 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పని చేస్తూ వస్తున్నానని, తనకు అవకాశం కల్పిస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు జాటోత్ దర్యానాయక్‌ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.మూడు నక్షత్రాల జెండా గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట పార్టీ జిల్లా నాయకులు జీడి సోమయ్య, కుమార్, శ్రీనివాస్, సోమయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



రాజవరం గ్రామ అభివృద్ధిపై ఆరోపణలు తగవు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కొందరూ అవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని, చిల్పూర్ మండలం రాజవరం గ్రామ అభివృద్ధిపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తగవని సర్పంచ్ మారేపల్లి తిరుమల క్రిష్ణామోహన్ రెడ్డి, ఎంపిటిసి లలితా శ్యాం కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత నాలుగు ఏండ్ల నుంచి గ్రామంలో రూ. 6కోట్లకు పైగా అభివృద్ధి పనులు చేశామని వివరించారు. స్థానిక ప్రజా ప్రతినిధులుగా రాష్ట్ర ప్రభుత్వ సాయంతో సిసి రోడ్లు మనఊరు-మనబడి ద్వారా పాఠశాలలో సుందరీకరణ, మౌళిక సదుపాయాలు, రైతువేదిక, వైకుంఠదామం, పల్లె ప్రకృతి వనం, కస్తూర్బా విద్యాలయం వంటి అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని తెలిపారు. గడీల పాలన అంటున్న నాయకులకు ఇవన్నీ కనబడడం లేదాని ప్రశ్నించారు. ఎన్నికలవేళ ప్రజలకు అసత్యాలు చెప్పి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతీ నెలా ఆసరా పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయని, కొద్దిపాటి సాంకేతిక కారణాలతో కొద్ది మంది ఆసరా పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నవన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమల కృష్ణమోహన్ రెడ్డి, ఎంపీటీసీ లలితా శ్యామ్ కుమార్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు యాకుబ్ పాషా, సోషల్ మీడియా ఇంచార్జీ ఎడ్ల ప్రశాంత్, మల్లయ్య, ఎడ్ల యాదగిరి, కర్ణాకర్, సంపత్, మోటం జంపయ్య, అబ్రహం, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ఇనుగుర్తి మండలం ఏర్పాటు

- **మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి**



నవతెలంగాణ-ఇనుగుర్తి

బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే ఇనుగుర్తి మండలం ఏర్పడిందని కెసిఆర్‌తోనే ప్రజా సంక్షేమం సాధ్యమవుతుందని బీఆర్ఎస్ ఇనుగుర్తి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 60 ఏళ్లలో జరగని అభివృద్ధి తొమ్మిదిన్నర ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందని, 35 సంవత్సరాల ఇనుగుర్తి మండల కలను సీఎం కేసీఆర్ నెరవేర్చారన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చేయడానికి మరొకమారు టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్‌కు అవకాశంకల్పించి కారు గుర్తుకు ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో ఎన్నికల ఇంచార్జ్ కేసముద్రం వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్ నాయకులు పిఎసిఎసి చైర్మన్ డికొండ వెంకన్న, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ గ్రామ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న, అయ్యగారిపెళ్లి సర్పంచ్ మామిడి శోభన్, చీనియ తండా సర్పంచ్ జాటూత్ అరుణ హరిచంద్ నాయక్, లాలు తండా సర్పంచ్ రామన్న, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి : ఎండీ రహీం

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులనుప్రజల్లోకి తీసుకెళ్లాలని మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి రహీం అన్నారు. శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో ఎండి రహీం ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రహీం మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామ పార్టీ సర్పంచులు, వార్డు మెంబర్లు, యూత్ నాయకులు, సోషల్ మీడియా ఇన్చార్జిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

డబ్బులతో రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ఓడించాలి

- **ఎంపీటీసీ గుండె బోయిన నాగమణి**

నవతెలంగాణ-గార్ల

డబ్బులు, పలుకుబడి ఉన్న నాయకులకే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ టిక్కెట్లు కేటాయిస్తోందని అహర్నిశలు కష్టపడి పని చేసే వారికి గుర్తింపు ఇవ్వని కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని సీతంపేట ఎంపిటీసి గుండె బోయిన నాగమణి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాగమణి మాట్లాడుతూ డబ్బులతో సీట్లు కొనుగోలు చేస్తూ గెలిచాక పార్టీలు మారే వ్యక్తులకు టిక్కెట్లు ఇస్తున్నారని కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు లేదని వాపోయారు. తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నాయని, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని చెప్పారు. ఇల్లందు ఎమ్మెల్యేగా ఉన్న బానోత్ హరిప్రియా నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నారని ఇల్లందు గడ్డపై ఈ అసెంబ్లీ ఎన్నికలలో గులాబీ జెండా ఎగరేయడానికి బీఆర్ఎస్ తరపున శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ఈ సమావేశంలో ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, కోఆప్షన్ సభ్యులు ఖదీర్, నాయకులు లింగాల ఉమేష్,పానుగంటి రాధాకృష్ణ, బి.మురళీ, బి. బాలు, ఎన్.నరసింహ తదితరులు పాల్గొన్నారు.



కనకయ్య గెలుపునకు జోరుగా ప్రచారం



నవతెలంగాణ-గార్ల

ఇల్లందు గడ్డం కాంగ్రెస్ అడ్డా అని ఈనెల 30న జరుగునున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ని ఓడించి కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ధనియాకుల రామారావు, పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్‌లు అన్నారు. ఇల్లందు నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరం కనకయ్యను గెలిపించాలని కాంగ్రెస్ అధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌కి ఓటర్లు పట్టం కట్టనున్నారని, మండలంలో రోజుకు రోజు కాంగ్రెస్ ఆదరణ చూస్తే తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీ లక్ష్మీ, సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ముల్కనూరు ఎంపిటీసీ మాళోత్ వెంకట్ లాల్, నాయకులు శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, జి.శ్రీను, చాంద్ మాల్, బి.హతిరాం, బి.నాగేశ్వరావు, వినోద, సిపిఐ మండల కార్యదర్శి జె.వెంకన్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే తెలంగాణ అభివృద్ధి : విజయ

నవతెలంగాణ-లింగాలఘనపురం

బీజేపీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ నాయకులు విజయ అన్నారు. శుక్రవారం మండలంలోని మాణిక్యపురం గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికి బీజేపీ చేస్తున్న అభివృద్ధి పనుల గురించి వివరించి బీజేపీ యొక్క మేనిఫెస్టో గురించి వివరించారు. ఇందులో భాగంగా మా యొక్క బీజేపీ అభ్యర్థి తెలంగాణ కోసం తృణప్రాయంగా ఉద్యమం ఉధృతం చేయడానికి మంత్రి పదవి వదులుకున్న నాయకుడు డాక్టర్ గుండె విజయరామారావు తను చేసిన తెలంగాణ ఉద్యమం గురించి వివరిస్తూ కమలం పై ఓటు వేయాలని కోరారు. పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సతీష్, ఆంజనేయులు, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

శనివారం నవంబర్ 25, 2023 | www.navatelangana.com



సభలో అభివాదం చేస్తున్న సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎంపీ సుభాషిణి అలీ

సీపీఐ(ఎం) బహిరంగ సభ

దృశ్యమాలిక

- జనగామ పట్టణంలో సీపీ(ఎం) ఎన్నికల ప్రచారం
- హాజరైన పార్టీ ముఖ్య నేతలు



మాట్లాడుతన్న జనగామ సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి మోకు కనకారెడ్డి



సుభాషిని అలీతో నేతల మహా ప్రదర్శన



సభలో అభివాదం చేస్తున్న సీపీఐ(ఎం) నేతలు



మహా ప్రదర్శనకు కదిలొచ్చిన ప్రజలు



మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ అబ్బాస్



సభకు హాజరైన మహిళా లోకం





మాట్లాడుతున్న పార్టీ సిద్దిపేట జిల్లా సెక్రటరి ఆముదాల మల్లారెడ్డి



ఆటపాటలతో అలరించిన కళాకారులు



ఎర్రజెండా చేతబట్టి.....



మాట్లాడుతున్న మోకు కనకారెడ్డి



ఎర్రజెండా వెంటే మేము సైతం.....



అదిగో పేదల పక్షపాతి.....



మాట్లాడుతున్న పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు









సభలో ప్రముఖుల ప్రసంగం వింటూ....



...ంగోలు కేంద్రం ప్రారంభం



...పర్తి గ్రామంలో ... ఆధ్వర్యంలో శు... లు కేంద్రాన్ని ప్రా... . వారు మాట్లా... కష్టపడి పండిం... ం కొనుగోలు చే... రకం వరి ధాన్యా... నికి రూ. 2183 ... రైతుల ఖాతాలో ...స్తుతం మార్కెట్లో ఏ పంటకు విలువ ఉందో తెలుసుకొని దానికి అనుగు... ని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రమాదేవి, సిసి కుమారస్వా... , వివోఏ తిరుమల, రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

దాస్యంకు న్యూశాయంపేట గౌడసంఘ...

నవతెలంగాణ-హన్మకొండ



బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ కు రోజురోజుకు మద్దతు పెరుగుతోంది. శుక్రవా రం గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూశాయంపేట గౌడ సంఘం గౌడ కులస్తులు దాస్యం వినయ్‌భాస్కర్‌కు మద్దతు ప్రకటించారు. న్యూ శాయంపేట గౌడ సంఘం అధ్యక్షుడు నర్మెట్టి రవీందర్ ఆధ్వర్యంలో గౌడ కులస్తులు అందరు ఏ... స్కర్‌కు పూర్తి మద్దతు తెలిపి అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటా... సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ కార్పొరేటర్ శివశంకర్ ఆధ్వర్య... కి దాస్యం అత్యధిక నిధులు మంజూరు చేసి అభివద్ధి చేశారని మళ్లీ అ...

...్నికలు నిర్వహించుకోవాలి

...పేట



...ల్లో శుక్రవారం బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ బల... దేవేందర్, పోలీస్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ ని... గా సిఐ మల్లేష్ మాట్లాడుతూ ఎన్నికలలో ఎ... ంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రశాం... జరిగేందుకు ప్రజలకు నమ్మకం కలిగిస్తూ... పారు. ఎన్నికల నియమ నిబంధనలను ప్రతి... ల కోడ్‌ను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు... రారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జ... యకులు, కార్యకర్తలు, ప్రజలు సహకరించాల... యంగా ప్రజాస్వామ్యబద్ధంగా వినియోగించు...

...ద్ధంగా ఉండాలి

...పూర్



...క్షల సమ... గా సిద్ధం... జిస్ట్ డాక్టర్... రం మండ... కళాశాల... అధ్యక్షతన... -ఒత్తిడిని... అంశంపై మానసిక ఆరోగ్యం పై అవగాహన... యూనిట్ ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో... ంగా డాక్టర్ ప్రహసిత్ ఎండి సైకియాట్రిస్టు... ర్థులు పరీక్షల సమయంలో అనుసరించా... రణ చర్యలు, శారీరక మానసిక ఆరోగ్య పరి... ల సన్నద్ధత మొదలగు అంశాలపై అవగా... మెడికల్ ఆఫీసర్ నాగరాజు మాట్లాడుతూ... కి లోను కావద్దని సలహాలు సూచనలు చేశా... ల అధ్యాపకులు కవిత, శ్రీదేవి, డాక్టర్ సాంబ... సుదాసు, కుమారస్వామి, శోభా దేవి, యామి... న్యారాణి, కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యా... రు.

...ఎస్ ప్రచారం

...ర్తి




...ర్ సతీమణి మాధవిలత. బ్యాంక్‌ఇంటింటికి... రు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే... లో ఓటు వేసే విధానం వద్దురాలికి చూపిం... బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల స... స్వప్నవైస్ ఎంపీపీ తంగెడ నగేష్, సర్పంచ్... రం అధ్యక్షుడు కడారి రాజు, మాజీ ఎంపిపి... డ్డి, శేషు,సూరయ్య, స్వామి, వెంకటేశ్ యాద... కాంత్, కార్తిక్, ప్రమోద్, ప్రశాంత్, రాజిరెడ్డి,... ్య తదితరులు పాల్గొన్నారు.

...ని ఊరుగొండ లో చల్లా ధర్మారెడ్డి గెలుపు కై... స్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని సూచిస్తూ... లని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ... అధ్యక్షుడు రామకష్ణ మాట్లాడుతూ ఎమ్మెల్యే... మెజారిటీతో గెలిపించడం ఖాయమని... వైస్ ఎంపీపీ జాకీర్ అలీ' మండల పార్టీ... గ్రామ పార్టీ అధ్యక్షుడు సునీల్ రెడ్డి' కర్ణాకర్'

...యు అభ్యర్థులను ఓడించాలి

...పేట



...ని ఎంసిపిఐ (యు) జిల్లా సహాయ కార్యదర్శి... రు. మండలంలోని కాట్రపల్లి, రాజుపల్లె, సా... గతిసింగారం, పత్తిపాక, శాయంపేట గ్రామా... నియోజకవర్గ ఎంసిపిఐ(యు)పార్టీ అభ్యర్థి... ంచాలని కోరుతూ విస్తృత ప్రచార నిర్వహిం... రాసం బుచ్చయ్య, పెంట తిరుపతి, మంద భ... రకొండ రమేష్, నాయకులు చిలుకల రాజన్న,... కార్యకర్తలు పాల్గొన్నారు.

...ంలోనే పేదలకు న్యాయం

...పేట

...నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాయ... యం జరిగిందని శాయంపేట, పెద్దకోడపాక... బ్బు ప్రకాశ్‌రెడ్డి అన్నారు. మండలంలోని శా... భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అ... రావు గెలుపు కోరుతూ శుక్రవారం కాంగ్రెస్... రం నిర్వహించారు. ఎన్నికల మేని ఫెస్టోలో... పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్య... బాసాని శాంతా రవి, దుబాసి కష్ణమూర్తి, మా... , వల్పదాసు వెంకటరమణ, మారపల్లి రాజు,... ర్కండేయ, ప్రకాష్ పాల్గొన్నారు.

...య సమ్మేళనం

...ొండ

...సముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో... ంటలకు గౌడ ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు... త్మీయ సమ్మేళనం కార్యక్రమంలో గౌడ జాతి... కంగా పాల్గొని గౌడ ఆత్మీయ సమ్మేళనాన్ని... తెలంగాణ గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్... ధ్యక్షులు శ్రీపతి గౌడ్ విజ్ఞప్తి చేశారు.

బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు ఒక్కటే : డీకే శివకు...



నవతెలంగాణ-కాజీపేట

దేశ చరిత్ర ఎంత గొప్పదో కాంగ్రెస్ పార్టీ చరిత్ర అంతే గొప్పదని, ప్రజలను దోచుకుంటున్న బిజెపి టిఆర్ఎస్ పార్టీలు ఒకటే అని, పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో ప్రజల్లో వచ్చిన మార్పు ఏమి లేదని కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ అన్నారు. శాసనసభ ఎన్నికలలో భాగంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ప్రచారం కొరకు రాష్ట్రానికి విచ్చేసిన డీకే శివకుమార్ వర్ధన్నపేట నియోజకవర్గం మడికొండలో ప్రచార నిర్వహించగా ప్రజలు బతుకమ్మలు బోనాలతో కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మడికొండ నందుగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి మాట్లాడుతూ భారతదేశ చరిత్ర ఎంత గొప్పదో కాంగ్రెస్ పార్టీ చరిత్ర అంతే గొప్పదని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక రాష్ట్రంలో గెలిస్తే తెలంగాణ రాష్ట్రంలో గల్లిగల్లి ప్రజలు సంబరాలు జరుపుకోవడం తమకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ అని, అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం కల్పించడమే పార్టీ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలను మరిచిపాలన సాగిస్తున్న కేసీఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పే సమయం వచ్చిందని, ప్రధాని నరేంద్ర మోడీ దేశంలో అవినీతి ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ అని చెప్పారని, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటే అన్నారు. 10 ఏళ్ల పాలనలో కేసీఆర్ ప్రజలకు చేసింది ఏమీ లేదని, రైతులను యువతను మోసం చేసి పాలన సాగించారన్నారు. నిరంతరం ప్రజల కొరకు పాటుపడే పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆశీర్వదించి రానున్న ఎన్నికల్లో గెలిపించాలని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేస్తుందన్నారు. విద్య వైద్యం ఉపాధి కల్పన కొరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు.

అనంతరం వర్ధన్నపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేఆర్ నాగరాజు మాట్లాడుతూ ప్రజలను పెన్షన్ పేరుతో మోసం చేస్తూ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని, స్థానిక శాసనసభ్యులు కనీసం మడికొండ డంపింగ్ యార్డ్ తరలించలేకపోయాడని, బేధాలు లేకుండా ప్రజలకు సేవలందించేది కాంగ్రెస్ పార్టీ అన్నారు.

ప్రజలు తమ ఆశీర్వదించి గెలిపిస్తే మడికొండ ప్రజల డంపింగ్ యార్డ్ సమస్యను వెంటనే పరిష్కరిస్తానని, స్థానిక శాసనసభ్యులు కబ్జాలను అక్రమాలను వెలికి తీసి కేసులు పెట్టిస్తానని, తాను 34 సంవత్సరాల పోలీసు ఉద్యోగంలో తన సేవలను చూసి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యుత్తమ సేవ పురస్కారాన్ని ఇచ్చారని, ప్రజలు వర్ధన్నపేట నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలన్నారు, తమ ఆశీర్వదించి గెలిపిస్తే పెద్ద కొడుకు లాగా ప్రజా సమస్యల పరిష్కారంలో నియోజకవర్గ అభివద్ధి కొరకు ముందు ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జంగా రాఘవరెడ్డి, నమిండ్ల శ్రీనివాస్, తొట్ల రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

పర్వతగిరి : ఈ నెల 30 న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపిస్తే వర్ధన్నపేట నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి చేస్తానని వర్ధన్నపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కే ఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని వడ్లకొండ, రోళ్లకల్, నారాయణ పురం, కల్లెడ, రావూరు, అన్నారం షరీఫ్, పర్వతగిరి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం ప్రజా దీవెనలో భాగంగా రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 పథకాలను ప్రజలకు వివరిస్తూ బీఆర్ఎస్ అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో ప్రతి పేద వాడికి న్యాయం జరుగుతుందన్నారు. ఈనెల 30 న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే నియోజక... నని, ప్రతీ ఊరు సమస్యల... తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రె... నేటర్ నమిండ్ల శ్రీనివాస్, కుం... జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ... తగిరి మండల అధ్యక్షుడు జా... క్షుడు పిన్నింటి అనిల్ రావు, ... డు వెంకటయ్య, ఎంపీటీసీ ల... నాయకులు కార్యకర్తలు పాల్గొ...

కాంగ్రెస్ పార్టీకి టీఏఎస్...

ఈనెల 30న తెలంగాణ ... కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ ... ణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ... టిస్తుందని తెలంగాణ అంబే... ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ... శుక్రవారం ఏర్పాటు చేసిన వి... మాట్లాడుతూ కాంగ్రెస్ పా... కల్పన, భూ సంస్కరణలు, ... నిర్మాణం, ఇండ్ల నిర్మాణం, ... పనులు ఎన్నో జరిగాయని ... ఎన్నికల్లో ప్రకటించిన 6 గ్యా... ఉపయోగపడతాయన్నారు.

ఈ సమావేశంలో గడ్డం... బొడ్డు భాస్కర్, గడ్డం కు... తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టులను పరిశీలించిన వ్యయ పరిశీలకులు

నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని పలు చెక్ పోస్టులను వ్యయ పరిశీలకులు రాహుల్ పంజాబ్ రావు శుక్రవారం పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బంది, బీఎస్ఎఫ్ పోలీసులకు పలుసూచనలు చేశారు. వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాల న్నారు. పోలీస్ వాహనాలతో సహా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన వాహనా లను సైతం తనిఖీ చేయాలన్నారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే వాటిని సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించందంతో పాటు, వాహనాలను తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100కి లేదా సంబంధిత పోలీస్‌స్టేషన్ వారికి సమాచారం అందించాలని



సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఎన్నికల్లో ప్రజలే గెలవాలి : కు...

నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎన్నికల్లో ప్రజలే గెలవాలని... మందు, డబ... ఉమ్మడి వరంగల్ జిల్లాను అభివృద్ధికి నోచుకోకుం... న్ని ఓడించాలని తెలంగాణ ఉద్యమకారుల వేదిక ... టి వెంకట్‌నారాయణ ప్రజలను అభ్యర్థించారు. ... హంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ... సంవత్సరాల నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా అభివ... స్థానంలోకి నెట్టబడిందన్నారు. అనేకమంది నాయ... ఎంపీలుగా ఎన్నికై వారి అభివద్ధిని మాత్రమే చూస... ర్మించిన అజాంజాహి మిల్లును మూత వేసి నాయక... రన్నారు. నిజాంకాలంలో ప్రారంభించిన విమాన ... లేదన్నారు. రైల్వేకోచ్‌ఫ్యాక్టరీ రాలేదన్నారు. జైలును ... కు తాకట్టు పెట్టారని దుయ్యబట్టారు. తెలంగాణ ... సాధించుకున్న కాకతీయ యూనివర్సిటీని సర్వనా... పట్టణాన్ని రెండు ముక్కలుగా చేశారని, ఈ నగరా... ర్చారని దుయ్యబట్టారు. వరంగల్, హనుమకొండ... లక్షల మంది విద్యావంతులు నిరుద్యోగులుగా మిగి... రీ కానీ పరిశ్రమగాని రాకపోవడం నాయకుల బ... రు. కల్వకుంట్ల కుటుంబానికి పొర్లు దండాలు పె... ఓట్లు వేస్తే ఇదే గతి పడుతుందని ఓటర్లను హెచ్చ...

కరీంనగర్, ఖమ్మం, సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్... నాయకులు నేర్చుకోలేక పోయారన్నారు. ప్రభు... కళాశాలలు, ఎయిడెడ్ కళాశాలలు మూసివేతకు సి... పెద్దనగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రాకపోవడ... రు. అనేకమంది రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రులు... జిల్లాను నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ... రూ.300 కోట్ల బడ్జెట్ ఇస్తానని ముఖం చాటేసి... శోచనీయమన్నారు. వరంగల్ ఉమ్మడి జిల్లాలో అధి... హౌజ్‌లు, వందల ఎకరాల భూములు, కోట్లాది ర... చుకున్న నాయకులు వరంగల్ నగరంలో ఒక్క ద... పేదవాళ్ళకి ఇవ్వలేకపోయారనిమండిపడ్డారు. ఉ... కవర్గాలు వెనుకబడిపోయి నిరుద్యోగం, పేదరికం ... కైనా యువకులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, పెన్ష... ణ ప్రజలను చైతన్యం చేసి దోపిడి పాలన అంతా... సర పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఎన్నికల్లో ప్రజ... సంచులు ఓడిపోవాలని ఉద్యమకారులకు పిలుపు...

కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా : ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-నడికూడ

కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని నడికూడ మండల కేంద్రంతో పాటు నర్సక్క పల్లి, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి, కౌకొండ, సర్వాపూర్, ధర్మారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్ని కల ప్రచారంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి రైతుల మీద ప్రేమలేదని, గతంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరా అర్ధరాత్రి ఇచ్చేదని,కానీ కేసీఆర్ నాయత్వంలో 24 గంటల నాణ్యమైన ఉచిత కరెంటు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం.కేసీఆర్ ఒక విజన్ ఉన్న నాయకుడు, ప్రతి ఒక్కరు స్వశక్తి మీద నిలబడి ఆర్థికంగా ఎదగాలని కోరుకునే నేత కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గత పాలనలో ఎక్కడ చూసిన ఆకలి కేకలు, అరాచకలేనని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో తెలంగాణ అభివద్ధి చెందిందని, వద్దులకు, వితంతులు, దివ్యంగులు, ఒంటరి మహిళలను సామాజిక బాధ్యతగా ఆదుకోవాలని ఉద్దేశంతో దేశంలో ఎక్కడ లేని విధంగా రూ.2 వెల పెన్షన్ ఇస్తున్నామని, రాబోయే రోజుల్లో దానిని రూ.5 వేలకు పెంచుతున్నామని అన్నారు.వందల్లో ఉన్నపెన్షన్ వేలల్లోకి తీసుకువచ్చిన ఘనత కేసీఆర్ దని అన్నారు.రైతు బీమా తరహాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి కేసీఆర్ బీమా చెల్లిస్తామని,ఆ బీమా ద్వారా రూ.5 లక్షల రూపాయలు అందిస్తామని అన్నారు.ఎన్నికల అనంతరం అసైన్డ్ భూములు కలిగి ఉన్నవారికి భూ హక్కులు కల్పిస్తామని అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని మళ్లీ ఐదేళ్ల సేవ చేసే అవకాశం కల్పించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కేయూ జ...

నవతెలంగాణ-నడికూడ



పరకాల నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో కాకతీయ యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతి యాదవ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉద్యమం నుండి విద్యార్థి నాయకుల... అండగా ఉన్నాయని, విద్యార్థి నాయకులను కాపా... స్తామన్నారు. కేయూ జాక్ ఛైర్మెన్ తిరుపతి య... వర్గాన్ని అన్నిరంగాల్లో అభివధి చేసిన చల్లా ధర్మా... లని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధు... తదితరులు పాల్గొన్నారు.

అరూరి సమక్షంలో సీపీఐ నుండి బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ ప్రాంతానికి చెందిన సిపిఐ జిల్లా నాయకుడు అంబాల సత్యం శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అంబాల సత్యం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు కెసిఆర్ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ఆరూరి గెలుపు కోసం తన వంతు కషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు కేతిరి రాజశేఖర్, చీకటి రవీందర్, పిట్టల సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ విజయానికి కృషి చేయాలి

పర్వతగిరి : వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించడం కషి చేయాలని శుక్రవారం మండలం లోని దౌలత్ నగర్ గ్రామపంచాయతీ పరిధి లోనీ బాజు తండా లో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. హ్యాట్రిక్ విజయం, లక్ష ఓట్ల మెజార్టీ తో గెలిపించడం కోసం ప్రచారం కొనసాగించారు.ఈ కార్యక్రమంలో భూక్య రవి, దౌలత్ నగర్ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, గోరుగుట్ట తండా సర్పంచ్ బానోత్ వెంకన్న నాయక్, తూర్పు తండా సర్పంచ్ విజయ రవి, బానోత్ రమేష్ నాయక్, ఇస్లావత్ హరీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మండలంలోని కొంకపాకలో డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అలాగే మండలంలోని ఏనుగల్‌లో బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గూడ నరేందర్ వర్మ, ధంశెట్టి నరసింగం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సంక్షేమ పథకాల అమలు ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని మజీద్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటిసి మేడిశెట్టి రాములు, సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వరరావు ఆధ్వర్యం లో మూడోసారి ఎమ్మెల్యే గా విజయం సాధించడం కోసం ముస్లింలు సంపూర్ణ మద్దతుఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రంగు జనార్ధన్,జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్, ముస్లిం




నాయకులు యాకూబ్, గౌస్‌పాషా, ఖుర్షీద్ అలీ, మున్నా, అంకూస్, నసీరుద్దీన్, యాకూబ్‌పాష, మహమూద్‌అలీ, శంషోద్దీన్, ఇమామ్,ముజమ్మిల్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : వర్ధన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపు కోరుతూ శుక్రవారం ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఎన్టీఆర్ నగర్, ఎస్ఆర్‌నగర్‌లలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్ లో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఎంతో అభివద్ధి చేశారని ప్రజలంతా మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి ఆరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఈర్ల రాజేందర్,కొత్తపల్లి యాదగిరి, పిట్ట నగేష్, ఈర్ల రాజు, ఆర్మూర్ కుమార్, ల్యాగలబిక్షపతి, రమేష్ రెడ్డి, అంజయ్య, సారంగం, హరిబాబు, భరత్, సుధీర్, రాజబాబు, ఆకుల వనజ, ఎండి యాకుబి, ప్రభావతి, నజీమా, రాజమణి, కవిత, రమా, తదితరులు పాల్గొన్నారు. పసులాది మల్లయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, మచ్చర్ల స్టాలిన్, ఎండి ఆఫీస్, అంబాల సత్యం, ప్రభాకర్, రమేష్, షాంషు, అశోక్, సంజీవ, సంతోష్, సమ్మక్క సరోజన, సరిత, వినమాల, రజిత, హైమా, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సేకరణ

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని 13 గ్రామాలలో మంచంపై నుండి లేవలేని నిస్సహాయ స్థితిలో ఉన్న వద్ధుల నుండి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల సేకరణ పూర్తి చేసినట్లు మోడల్ కోడ్ కండక్ట్ అధికారి, తహసిల్దార్ సుభాషిని తెలిపారు. మండల పరిధి లో ని 13 గ్రామాల్లో 16 మంది వృద్ధులను గుర్తించగా, అందులో ఇటీవల ఇద్దరు... గురువారం కొప్పుల గ్రామంలో మొట్టమొదటి పోస్ట... శుక్రవారం మిగిలిన 13 మంది ఓటర్ల నుండి పో... పోలింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్, ... వీడియో చిత్రీకరణలో ఓట్లు వేయించినట్లు తెలిపా...

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆమంచ క... పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆపన్నహస్తం అందించాలని వేడుకోలు

నవతెలంగాణ-చెన్నారావుపేట

నాభర్త లెప్రసి వ్యాధి బాధపడుతూ గత రెండు సంవత్సరాల క్రితం చనిపోవడంతో ఇల్లు కిరాయికి ఇచ్చే నాథుడు లేక ఊరి చివరలో ఒక చెట్టు కింద నివసిస్తున్న నాకు కూడు గూడు కల్పించడి మహాప్రభో.. అని ఓ నిరుపేదరాలు రోధిస్తూ వేడుకున్న సంఘటన మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో కలిచివేసింది, ఇదే గ్రామానికి చెందిన అనుమండ్ల శోభ శుక్రవారం విలేకరులకు తన ఆవేదన తెలిపారు. నేను నా భర్త గత కొన్ని సంవత్సరాలుగా సొంత ఇల్లు లేక కిరాయి ఇంట్లో ఉంటున్నామని నా భర్తకు లేప్రసి అనే వ్యాధి రావడంతో ఊరు చివరన చెట్టు కింద ఉండే వాళ్ళం గ్రామంలోని యువకులు చేరతీసి వివిధ పత్రిక లో వచ్చిన కథనాలకు సంబంధించి జిల్లా అధికారులు, సహదయ అనాధ వద్ధఆశ్రమలకు పంపించి ఆశ్రయాన్ని కల్పించారని తెలిపారు. నాకు ఓటు ఉంది ఇల్లు లేదు, ఆసరా పెన్షన్ లేదు, రేషన్‌కార్డు లేవని గ్రామస్తుల, ప్రజా ప్రతినిధుల సహాయ సహకారాలతో సౌకర్యాలు కల్పించాలని రోధిస్తూ తెలిపారు.



ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

- రూ.7లక్షల విలువ గల 25 వాహనాల స్వాధీనం



నవతెలంగాణ-కాశిబుగ్గ

ద్విచక్ర వాహనాల దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని ఏనుమాముల పోలీసులు అరెస్టు చేసి అతని నుండి రూ. 7లక్షల విలువ గల 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం ఏనుమాముల పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మామునూరు ఏసిపి సతీష్‌బాబు నిందితుని వివరాలను వెల్లడించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గతంలో జరిగిన ద్విచక్ర వాహనాల దొంగతనాలకు సంబంధించిన కేసులో అనుమానితుల గురించి గురువారం ఏనుమాముల పోలీసులు బాలాజీనగర్ జంక్షన్‌వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా ద్విచక్రవాహనంపై వస్తుండగా పట్టుకున్నారు. సదరు వ్యక్తి ములుగు జిల్లా వెంకటాపురం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన కంప విజయ్(25)గా గుర్తించారు. విజయ్ తల్లి చిన్నతనంలోనే మరణించగా తండ్రి మరొకరిని వివాహం చేసుకొని భూపాలపల్లి జిల్లా ఆజంనగర్‌లో ఉంటున్నాడు. దీంతో కంప విజయ్ తన అమ్మమ్మ (బొడ్డువానిపల్లి గ్రామం) వద్ద ఉంటూ కొంతవరకు చదువుకున్నాడు. చదువును మధ్యలోనే ఆపేసి చెడు అలవాట్లకు బానిసై వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలోని శివనగర్ ప్రాంతానికి వచ్చాడు. శివనగర్‌లో పాత నేరస్తులతో స్నేహం చేస్తూ చిన్నతనం నుండే దొంగతనాలు చేసేవాడు. ఇతనిపై గతంలో పలు పోలీస్ స్టేషన్లలో దొంగతనాల కేసులు నమోదై జైలు శిక్ష అనుభవించి బయటికి వచ్చిన తన ప్రవర్తనను మార్చుకోకుండా ఎప్పటిలాగే దొంగతనాలు చేస్తున్నట్లు ఏసీపీ తెలిపారు. నిందితుడు విజయ్ నుండి రూ.7.05లక్షల విలువైన 25 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఏసీపీ సతీష్ బాబు తెలిపారు. కాగా నిందితుడిని పట్టుకోవడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన ఏనుమాముల సీఐ మహేందర్, ఎస్సై శ్రీకాంత్, ఏఎస్ఐ ఉప్పలయ్యతోపాటు సిబ్బందికి ఏసీపీ సతీష్‌బాబు రివార్డు అందజేసి అభినందించారు.

26న జేఎన్ఎస్‌లో మహిళా కబడ్డీ క్రీడాకారుల ఎంపికలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల ఆదివారం 26వ తేదీ సాయంత్రం 3 గంటలకు హనుమకొండ జేన్స్ గ్రౌండ్ నందు సీనియర్ ఉమెన్ కబడ్డీ సెలక్షన్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కమిటీ అసోసియేషన్ సంబంధించిన జోనల్ కబడ్డీ అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాకబడ్డీ అసోసియేషన్ బాధ్యులు సీనియర్ ఉమెన్ క్రీడాకారులకు తెలియజేసి సరైన టైంలో గ్రౌండ్‌కు తీసుకొని రాగలరుఇందులో సెలక్షన్ వెయిట్ బిలో75 కేజీ క్రీడాకారులు నిజాంబాద్ లో జరిగే స్టేట్ ఛాంపియన్షిప్లో పాల్గొనేదరు అని అజీజ్ ఖాన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు సారంగపాణి జిల్లా కబడి అసోసియేషన్అధ్యక్షులుతెలియజేసినారు. కావున సీనియర్ క్రీడాకారులు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ జోన్ అధ్యక్ష కార్యదర్శులు జిల్లా బాధ్యులు మీ ప్రాంత క్రీడాకారులకు తెలియజేసి మీరు సరైన టైముకు వచ్చి సెలెక్షన్ను విజయవంతం చేయగలరని జిల్లా కబడ్డీ ఉపాధ్యక్షులు కొత్త కష్టారెడ్డి, తెలియజేసినార్.

బీఆర్ఎస్ గూటికి చేరిన మాజీ ఎంపీపీ

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ధైనంపల్లి స్వరూప బాబు కాంగ్రెస్ పార్టీని వీడి శుక్రవారం ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు, చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా తమ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈనెల 30న జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో కార్యకర్తలు అందరూ సైనికుల్లా పనిచేసే భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్రను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం శాయంపేట గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, చేనేత సొసైటీ మాజీ చైర్మన్ దిడ్డిరమేష్, ఉపసర్పంచ్ ధైనంపల్లి సుమన్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజేందర్, నాయకులు పాపయ్య, శివ పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా : దాస్యం



నవతెలంగాణ-హన్మకొండ

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోని 47, 62, 63 డివిజన్‌లలోని వివిధ పార్టీలకు చెందిన 350 మంది కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పెసరు రవి కిషోర్,రోహిత్ సింగ్ ఠాగూర్,లాల్ మహమ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో జరిగిన సంఘటనలు, సన్నివేశాలు, ఉద్యమమే ఊపిరిగా నేను చేసినటువంటి కార్యక్రమాల గురించి మీకు తెలుసన్నారు. కష్టకాలంలోనూ, వర కష్టకాలంలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉన్నానని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత అనేక అభివద్ధి కార్యక్రమాలు చేయడంతో పాటు పదేళ్ల పాలనలో ఎనలేని అభివద్ధి చేశానని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గం ఇప్పటికే ఐటీ హబ్‌గా,ఎడ్యుకేషనల్ హబ్ గా, కల్చరల్ హబ్‌గా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇక్కడున్న టువంటి యువతకు ఉద్యోగ, ఉపాధి కోసం స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను టాస్క్ వారి సహకారంతో నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మీకు ఏ సమస్య వచ్చినా నా దష్టికి తీసుకు వస్తే దాన్ని పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని అన్నారు.గెలిచినా తర్వాత ప్రభుత్వం నుండి అందె ఎ అవకాశం అయినా కల్పిస్తానన్నారు. సుదర్శన్, ప్రవీన్, రంజిత్, చంతమ్మ, అసిఫ్, అలీమ్, పాల్సన్, రాజు, మనోజ్ పార్టీలో చేరారు.

సుజిత్‌నగర్ కాలనీవాసుల మద్దతు

గ్రేటర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం 31వ డివిజన్ సుజిత్ నగర్ కాలనీ వాసులు సుమారు 600 మంది పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ భాస్కర్ ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. శుక్రవారం బిఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్ భాస్కర్ 31 డివిజన్ లో పర్యటించారు. ఈ సందర్భంగా 31వ డివిజన్ కార్పొరేటర్ మామిడ్ల రాజు, కూడా డైరెక్టర్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు పెద్దసంఖ్యలో స్వచ్ఛందంగా దాస్యంకు మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆలకుంట వెంకన్న ,డివిజన్ ఇన్చార్జ్ జోరిక రమేష్ , మాజీ డివిజన్ అధ్యక్షులు వేల్పుల వేణుగోపాల్, కారు ఉపేందర్,సీనియర్ నాయకులు దేవులపల్లి జానకిరాములు, డాక్టర్ సదానందం , గన్నార ప్రసాద్ , గజ్వేల్లి మౌళి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి : సీఐ గోపి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అందుకు కావాల్సిన పూర్తి రక్షణ బాధ్యత పోలీసులు తీసుకుంటారని ఇన్‌స్పెక్టర్ తుమ్మ గోపి అన్నారు. మండలంలోని సమస్యాత్మగా గ్రామాలలో కేంద్ర బలగాలతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సూదన్‌పల్లిలో కేంద్ర బలగాలతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్‌లో ప్రజలనుద్దేశించి ఇన్‌స్పెక్టర్ గోపి మాట్లాడారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడితే ఎంతటి వారికైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలీసు వ్యవస్త పూర్తిగా పారదర్శకంగా వ్యవహరించి పార్టీలకతీతంగా ప్రజలకు రక్షణగా ఉంటుందన్నారు. ఎట్టి పరిస్థితిల్లో పక్షపాత దోరణితో పోలీసు వ్యవస్థ పనిచేయదని ప్రజలు గుర్తించాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా ఎన్నికలు శాంతియుత వాతావరణంలో కొనసాగేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలిగించినా, ప్రలోభాలకు, బెదిరింపులకు గురిచేసినా ఆయా పార్టీల అభ్యర్థులతో పాటు బాద్యుతలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యాత్మక గ్రామాలలో ఇప్పటికే కేంద్ర బలగాలను మోహరింపజేసి ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే విధంగా వారిలో మనోదైర్యాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఓటరు తప్పక తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు.

నవంబర్ 30వ తేదీన పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని దీన్ని ప్రజలు, పార్టీ అభ్యర్థులు, పార్టీల బాద్యులు ఇందుకు సహకరించాలని కోరారు. ఓటింగ్ రోజు ఓటర్లను ప్రశాంతంగా ఓటు వేసుకునేందుకు అన్ని పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు సహకరించాలన్నారు. ఎన్నికల అధికారుల విధులకు ఆటంకం కలిగించినా, ఓటరు పట్ల అనుచితంగా ప్రవర్తించినా వారిపై కేసులు నమోదు అవుతాయని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్సైలు సురేష్, అశోక్, రాజు, ఎండీ.వలీ, ఏఎస్సైలు జనార్ధన్, నందమాచారి, పోలీసు సిబ్బంది ప్రభాకర్, సుజాత, మధు, రత్నాకర్, క్రాంతి, సోమయ్య, మల్లికార్జున్, రాజయ్య, ప్రకాష్, కేంద్ర బలగాలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

నవతెలంగాణ-సుబేదారి



ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం అని టీఎన్జీవోస్ అధ్యక్షుడు ఆకుల రాజేందర్ అన్నారు. టీఎన్జీఓస్ యూనియన్ హనుమకొండ జిల్లా సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్యక్షతన కలెక్టరేట్ లోని టీఎన్జిఓస్ భవన్లో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిది అని ప్రతి ఒక్కరూ ఓటును సద్వినియోగ పరుచుకోవాలని పేర్కొన్నారు. ఎలక్షన్ డ్యూటీ పడ్డ ఉద్యోగులు తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రతిసారి ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతున్నదని ఈ సారి ఓటింగ్ శాతం పెంచుటకు ప్రతిఒక్క ఉద్యోగి కృషి చేయాలని కుటుంబ సభ్యులు అందరు ఓటింగ్‌లో పాల్గొనేలా చూడాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ పుల్లూరి వేణు గోపాల్, కేంద్ర సంఘం నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్, కత్తి రమేష్, భూక్యా రామునాయక్, మోయిజ్, లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు రాజమౌళి, రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, గోపికష్ణ, శ్రీనివాస్, రాజీవ్, భగవాన్ రెడ్డి, గౌతమ్, పైడి రాజు, ప్రణయ్, పథ్వి, సుధాకర్, అజయ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

హసన్‌పర్తిలో బీఆర్ఎస్ వినూత్న ప్రచారం

- నోరు మెదపకుండా హ్యాండ్ మైక్‌తో నినాదాలు
- ఎన్నికల్లో కొత్తపుంతలు తొక్కుతున్న నాయకుల ప్రచారం

నవతెలంగాణ-హసన్‌పర్తి



గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకుల వినూత్న ప్రచారం స్థానికులను ఆలోచనలో పడేసింది. నాయకులు, కార్యకర్తలు నోరు మెదపకుండా హ్యాండ్ మైక్‌తో నినాదాలు చేశారు. ఒకసారి రికార్డు చేసిన వాయిస్‌ను పదేపదే చెప్పకుండా హ్యాండ్ మైక్ ద్వారా డివిజన్‌లోని పలు కాలనీలలో తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలంటూ ఓటర్లను అభ్యర్థించారు. ఎన్నికల్లో కొత్త పుంతలతో నాయకుల ప్రచారం డివిజన్ ప్రజలను ఆశ్చర్యానికిలోను చేసింది. శ్రమ లేకుండా గడపగడప తిరుగుతూ కారు గుర్తుకే మన ఓటు... జై తెలంగాణ... జై బీఆర్ఎస్ అంటూ హ్యాండ్ మైకుతో డివిజన్‌లో తిరుగుతూ కార్యకర్తలు, నాయకులు తిరుగుతూ ప్రచారం చేయడం పట్ల ఆ పార్టీ మీద, ఎమ్మెల్యే అభ్యర్థి మీద వారికి ఉన్న ప్రేమను, నమ్మకాన్ని బట్టబయలు చేస్తుందని పలువురు చర్చించుకుంటున్నారు.